ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -119 | పేజీలు - 08 | వెల - 03/- | ఆదివారం 10 ఆగస్టు 2025



## రక్షా బంధన్తో బంధాలు
# మరింత బలోపేతం

**ప్రముఖుల శుభాకాంక్షల వెల్లువ ప్రత్యేక పర్వదినం రోజ అందరికీ విషెస్ : మోదీ**

**మీ అందరికీ అన్నగా నేనున్నా: చంద్రబాబు మహిళాభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం : రేవంత్రెడ్డి**

హైదరాబాద్, **ఆగస్టు 10రిపబ్లిక్ న్యూస్ :** అన్నాచెల్లెళ్ల మధ్య ఉండే ప్రేమ, అప్యాయత, నమ్మకాలకు ప్రతీకగా జరుపుకునే రాఖీ పౌర్ణమి సంద ర్భంగా ప్రధానితో పాటు ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు, ఇతర రాజకీయ ప్రముఖులు తమ సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా ప్ర జలకు శుభాకాంక్షలు తెలిపారు.. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ 'ఎక్స్' వేదికగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. "ఈ ప్రత్యేకమైన రాఖీ పండుగ సందర్భంగా అందరికీ నా శు భాకాంక్షలు" అని పోస్ట్ చేశారు.

మిగతా 2లో.



## మళ్లీ జన్మంటూ ఉంటే
# ఏజెన్సీలో పుడతా..!!

**ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా పాడేరులో సీఎం చంద్రబాబు**

- ఇది దేవుడు సృష్టించిన అద్భుతం...
- మళ్లీ జన్మంటూ ఉంటే ఇక్కడే పుడతా: సీఎం చంద్రబాబు
- గిరిజనుల ఉద్యోగ రిజర్వేషన్లపై జీవో 3ను పునరుద్ధరిస్తామని కీలక ప్రకటన
- ఏజెన్సీలో రోడ్లు, తాగునీటి కోసం వేల కోట్ల నిధులు మంజూరు
- గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటుకు నిర్ణయం
- గత ప్రభుత్వ వైఫల్యం వల్లే జీవో 3 రద్దయిందని విమర్శ
- అరకు ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెటింగ్ కల్పిస్తామని వెల్లడి

అల్లూరి **ఆగస్టు 9 రిపబ్లిక్ న్యూస్**
గిరిజనుల అభివృద్ధి రాష్ట్ర సమగ్ర వికాసానికి కీలకమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని లగిశపల్లిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.



మిగతా 2లో.

# ఈసీ సంచలనం..
## 334 రాజకీయ పార్టీలపై వేటు

- గత ఆరేళ్లుగా ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయకపోవడమే కారణం
- రిజిస్టర్డ్ చిరునామాల్లోనూ కనిపించని పార్టీ కార్యాలయాలు
- ఎన్నికల వ్యవస్థ ప్రక్షాళనలో భాగంగా ఈసీ కీలక నిర్ణయం
- తాజా చర్యతో 2,520కి తగ్గిన గుర్తింపు లేని పార్టీల సంఖ్య
- దేశంలో 6 జాతీయ, 67 రాష్ట్ర పార్టీలు ఉన్నాయని వెల్లడి

**ఆగస్టు 9రిపబ్లిక్ న్యూస్**
దేశంలోని రాజకీయ వ్యవస్థ ప్రక్షాళన దిశగా కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. గత ఆరేళ్ళుగా కనీసం ఒక్క ఎన్నికలో కూడా పోటీ చేయని, క్రియారహితంగా ఉన్న 334 రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ను రద్దు చేస్తున్నట్లు శనివారం అధికారికంగా ప్రకటించింది. కేవలం కాగితాలకే పరిమితమైన ఈ పార్టీలపై వేటు వేయడం ద్వారా ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచాలని ఈసీ లక్ష్యంగా పెట్టుకుంది.




మిగతా 2లో.

## పులివెందుల జడ్పీ
# ఉప ఎన్నిక రగడ...



**విజయవాడలో ఈసీ కార్యాలయం ఎదుట వైసీపీ నేతల ధర్నా**

**పులివెందుల జడ్పీ ఉప ఎన్నికలో పోలీసుల తీరుపై నిరసన**

**ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆరోపణలు**

**తమ నాయకులపై దాడులను పోలీసులు పట్టించుకోవడం లేదని విమర్శ**

**పోలీసులు ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తున్నారని ధ్వజం**

అమరావతి, **ఆగస్టు 9రిపబ్లిక్ న్యూస్**
పులివెందుల నియోజకవర్గంలో జరుగుతున్న జిల్లా పరిషత్ ఉప ఎన్నికల్లో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ వైసీపీ నాయకులు విజయవాడలో ఆందోళనకు దిగారు. పోలీసుల తీరుకు నిరసనగా రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ, మిగతాది 2లో...

## 6 పాక్ యుద్ధ విమానాలు కూల్చేశాం

వాటిలో ఎఫ్-16లు కూడా ఉన్నాయి
ఎస్400 గేమ్ చేంజర్..
వైమానిక దళాధిపతి ఏపీ సింగ్



2లో.



## తెలంగాణలో ఎన్టీపీసీ రూ. 80 వేల కోట్ల ఫ్లోటింగ్ సోలార్ పెట్టుబడులు

హైదరాబాద్, **ఆగస్టు 9రిపబ్లిక్ న్యూస్**
తెలంగాణకు పెద్ద గుడ్ న్యూస్ చెప్పింది. విద్యుత్ ఉత్పత్తి రంగంలో దేశంలోనే అగ్రగామి అయిన ఎన్టీపీసీ.. తెలంగాణ రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సన్నద్ధమైంది. సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ నాయకత్వంలోని ప్రతినిధుల బృందం సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయింది. జూబ్లీహిల్స్లోని సీఎం రేవంత్ నివాసంలో జరిగిన ఈ భేటీలో తమ భవిష్యత్ ప్రణాళికలను సింగ్ వివరించారు.తెలంగాణ రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులపై దాదాపు రూ.80,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు ఎన్టీపీసీ తెలిపింది. ముఖ్యంగా ఫ్లోటింగ్ సోలార్ (నీటి మీద తేలియాడే సౌర విద్యుత్ ప్లాంట్లు) ద్వారా తెలంగాణలో సుమారు 6,700 మెగావాట్ల ఉత్పత్తి సాధ్యమని

మిగతా 2లో.

# ఏపీ పోలీసింగ్ భేష్

- ఇండియా జస్టిస్ రిపోర్టులో 2025లో 2 వ స్థానం
- వైసీపీ హయాంలో పోలీసు వ్యవస్థ దుర్వినియోగం
- నాటి పాలకుల నిర్వాకంతో 2022లో 5వ స్థానం
- కూటమి రాకతో గాడినపడ్డ శాంతిభద్రతలు
- జైళ్ల శాఖ పనితీరులో 4వ ర్యాంకు
- పోలీసు శాఖలో మహిళల భాగస్వామ్యంలో ఏపీ టాప్
- ఖైదీల సంక్షేమంలోనూ మన రాష్ట్రమే బెస్ట్
- అగ్రస్థానంలో నిలబెడతాం: సీఎం చంద్రబాబు

%అమరావతి, **ఆగస్టు 9రిపబ్లిక్ న్యూస్**
ప్రజలకు సత్వర న్యాయం అందించటంలో, పటిష్టమైన శాంతిభద్రతల నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ పనితీరు గతం కంటే చాలా మెరుగైంది. ఈ విషయం శనివారం విడుదలైన ఇండియా జస్టిస్ రిపోర్ట్ – 2025లో స్పష్టమైంది. జాతీయ స్థాయిలో ఆ రిపోర్టు ఓవరాల్ ర్యాంకింగ్లో ఆంధ్రప్రదేశ్ 2వ స్థానాన్ని దక్కించుకుంది.




మిగతా 2లో.

# గేట్ వే ఆఫ్ హైదరాబాద్
## గాంధీ సరోవర్ వద్ద ఓఆర్ఆర్పై నిర్మాణం

**బహుళ ప్రయోజనాలతో మూసీ పునరుజ్జీవం : సీఎం రేవంత్ ఆదేశం**

**హైదరాబాద్ : ఆగస్టు 9రిపబ్లిక్ న్యూస్**
హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియాలో చేపట్టే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ను బహుళ ప్రయోజనాలుండేలా అత్యంత అధునాతనంగా నిర్మించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి అధికారులను అదేశించారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు స్వాగతం పలికేలా హైదరాబాద్ ముఖద్వారం గా హిమాయత్సాగర్ గాంధీ సరోవర్ దగ్గర ఓఆర్ఆర్పై 'గేట్ వే అఫ్ హైదరాబాద్' నిర్మించాలని సూచించారు.



మిగతా 2లో.

# రక్షా బంధన్‌తో బంధాలు మరింత బలోపేతం





(మొదటి పేజీ తరువాయి)

సోదర, సోదరీమణుల మధ్య ఉండే విడదీయరాని ప్రేమ, విశ్వాసం, రక్షణ అనే బంధానికి అంకితమైన పవిత్రమైన పండుగ 'రక్షాబంధన్ "ఈ సందర్భంగా దేశ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాం క్షలు. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందాన్ని, ఉత్సాహాన్ని నింపాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు.

అన్నా చెల్లెళ్ల అనుబంధం వ్యక్తం చేస్తూ 'నీ కోసం నేనున్నాను' అనే భరోసా కల్పించే శుభ సందర్భమే రాఖీ పర్వదినమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అందుకే రాఖీ పౌర్ణమి మనందరికి ప్రత్యేకమ ని అన్నారు. మీ అందరికి అన్నగా.. మీకు రక్షణ కల్పించే, మీ జీవితాల్లో వెలుగులు నింపే బాధ్యత నాది అని ఆడబిడ్డలకు భరోసా ఇచ్చారు... మహిళల బాగుకోసం అహర్నిశలూ పని చేస్తానని హామీ ఇచ్చారు.ప్రేమ ఆప్యాయలతో అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల బంధం మరింత బలపడాలని కోరుకుంటూ, పవిత్ర రాఖీ పౌర్ణమి సందర్భంగా ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ శుభదినం రోజున అందరి ఇళ్లలో ఆనందం, ఆరోగ్యంతో గడపాలని ఆకాంక్షించారు. ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయా లన్న సంకల్పంతో మహిళాభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తోందని గుర్తుచేశారు.అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ సందర్భంగా... ప్రజలందరికీ మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. "రక్షాబంధన్ పండుగ సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, నిబద్ధతకు చిహ్నం" అని పేర్కొన్నారు. శ్రావణ మాస పౌర్ణమి రోజున జరుపుకునే ఈ పండుగ, అన్నాచెల్లెళ్ల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుంద ని అన్నారు.

# మళ్లీ జన్మంటూ ఉంటే ఏజెన్సీలో పుడతా..!!



(మొదటి పేజీ తరువాయి)

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి భారీ ప్యాకేజీ ప్రకటించారు. ఏజెన్సీ సమగ్రాభివృద్ధికి, గిరిజనుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పాడేరులో జరిగిన సభలో ప్రసంగించిన ఆయన, గిరిజనుల చిరకాల ఆకాంక్ష అయిన ఉపాధ్యాయ ఉద్యోగాల్లో 100 శాతం రిజర్వేషన్లు కల్పించే జీవో నంబర్ 3ను పునరుద్ధరించే బాధ్యత తనదేనని ఉద్ఘాటించారు.

ఏజెన్సీ ప్రాంతాలను దేవుడు సృష్టించిన అద్భుతంగా అభివర్ణించిన చంద్రబాబు, ఇక్కడి స్వచ్ఛమైన కొండలు, సహజసిద్ధమైన ప్రజల మనస్తత్వం తనను ఆకర్షించాయని తెలిపారు. "మళ్లీ జన్మ ఉంటే ఈ ఏజెన్సీలోనే పుట్టాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. గిరిజనుల సహజ నైపుణ్యం, సామర్థ్యాలను ప్రశంసిస్తూ, వారి అభివృద్ధి ద్వారానే రాష్ట్రం సంపూర్ణ వికాసం సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మొదటి నుంచి ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడిగా ఎన్టీఆర్‌ను గుర్తు చేస్తూ, ఆ దిశగా తమ ప్రభుత్వం కృషి కొనసాగిస్తుందని చంద్రబాబు తెలిపారు.

ఏజెన్సీలోని 1,483 గిరిజన గూడేలకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు రూ. 2,850 కోట్లు మంజూరు చేస్తున్నామని చంద్రబాబు ప్రకటించారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికీ పరిశుభ్రమైన తాగునీరు అందిస్తామని, దీని కోసం రూ. 220 కోట్లతో పనులు చేపడుతున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలను మెరుగుపరిచేందుకు రూ. 482 కోట్ల వ్యయంతో ఐదు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు పాడేరు, రంపచోడవరం, శ్రీశైలం ఐటీడీఏల పరిధిలోనూ ఆసుపత్రులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.జీవో నంబర్ 3 రద్దు కావడానికి గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని చంద్రబాబు ఆరోపించారు. తమ హయాంలో గిరిజన యువతకు న్యాయం చేసేందుకు రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ఆధారంగా జీవో తెచ్చామని, కానీ గత ప్రభుత్వం కోర్టులో సరిగ్గా వాదనలు వినిపించలేకపోయిందని విమర్శించారు. న్యాయపరమైన అంశాలను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా ఈ జీవోను పునరుద్ధరించి గిరిజనులకు న్యాయం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.ఏజెన్సీ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా బ్రాండింగ్ కల్పిస్తామని చంద్రబాబు తెలిపారు. కాఫీ, మిరియాలు, పసుపు వంటి ఆర్గానిక్ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి ధర లభించేలా చూస్తామన్నారు. వెదురు ఉత్పత్తుల ద్వారా 5 వేల మంది గిరిజన మహిళలకు ఏడాదికి లక్ష రూపాయల ఆదాయం వచ్చేలా ప్రత్యేక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. టూరిజం హబ్‌గా ఏజెన్సీ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని, యువతకు ఇక్కడే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ పథకాలైన పెన్షన్ల పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం వంటివి ఇప్పటికే అమలు చేస్తున్నామని గుర్తుచేశారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం తనకు రెండు కళ్ల వంటివని, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు అన్ని చర్యలు తీసుకుంటానని చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఏపీ పోలీసింగ్ భేష్

(మొదటి పేజీ తరువాయి)

ఇండియా జస్టిస్ రిపోర్టును 2019 నుంచి టాటా ట్రస్టు ఆధ్వర్యంలో ప్రకటిస్తున్నారు. ప్రస్తుతం ఇచ్చిన నివేదిక నాలుగోది. సుదీర్ఘ అధ్యయనం తర్వాత రాష్ట్రాలకున్న సత్వర న్యాయాన్ని వెలువరించే సామర్థ్యాన్ని అంచనా వేసి ఈ నివేదికను విడుదల చేస్తారు. ముఖ్యంగా పోలీసు, న్యాయ, జైళ్ల శాఖల పనితీరుతో పాటు బాధితులకు న్యాయ సహాయం(లీగల్ ఎయిడ్) అందుతున్న తీరును అధ్యయనం చేసి ఈ నివేదిక రూపొందించారు. రాష్ట్రాల మానవహక్కుల కమిషన్ల పనితీరునూ అధ్యయనం చేసి నివేదికలో పొందుపరిచారు. పోలీసుశాఖ పనితీరు పరంగా ఏపీ 2వ స్థానంలో ఉంది. జైళ్ల శాఖ పనితీరులో 4వ స్థానంలో, న్యాయశాఖ పనితీరులో 5వ స్థానంలో, లీగల్ ఎయిడ్ పరంగా 5వ స్థానంలో ఉంది.

వైఎస్ జగన్ హయాంలో రాజకీయ ప్రతీకారాలు, ప్రతిపక్ష నాయకుల్ని టార్గెట్ చేసేందుకు పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేశారు. దీంతో 2022లో ఇచ్చిన ఇండియా జస్టిస్ రిపోర్టు ర్యాంకుల్లో వెనకబడి ఏపీ 5వ స్థానానికి పడిపోయింది. 2019 నుంచి 2024 వరకు సత్వర న్యాయంతో పాటు ఇతర అంశాల్లో వెనుకబడిన రాష్ట్రం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గాడిన పడిందని, చట్టబద్ధ పాలన తిరిగి వచ్చిందని ఇండియా జస్టిస్ రిపోర్టు వెల్లడించింది. పోలీసింగ్‌తో పాటు న్యాయసహకారాన్ని అందించటంలో ఏపీ పనితీరు మెరుగైనట్టు నివేదిక స్పష్టం చేసింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు, పోలీసింగ్, న్యాయవ్యవస్థ పనితీరు, సామాజిక, చట్టపరమైన పాలన తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఏపీకి ర్యాంకింగ్ ఇచ్చినట్లు నివేదిక పేర్కొంది. మొత్తం పది పాయింట్లకు 6.78 స్కోర్‌తో జాబితాలో మొదటి స్థానాన్ని కర్ణాటక దక్కించుకుంది. 6.32 స్కోరుతో ఏపీ రెండో స్థానంలో నిలిచింది. తర్వాత స్థానాల్లో తెలంగాణ, కేరళ, తమిళనాడు వరుసగా ఉన్నాయి.

ఖైదీల సంక్షేమం విషయంలోనూ ఏపీ టాప్‌లో ఉంది. ఒక ఖైదీకి రోజుకి రూ. 500 ఖర్చు చేస్తూ ఏపీ దేశంలోని మిగిలిన రాష్ట్రాలకన్నా ముందు వరుసలో ఉంది. పోలీసు శాఖలో ఖాళీల భర్తీ విషయంలోనూ ఏపీ మెరుగ్గా ఉంది. పోలీసు కానిస్టేబుల్స్, పోలీసు అధికారుల ఖాళీలు జాతీయ సగటు కన్నా ఏపీలోనే తక్కువగా ఉన్నాయి. ఏపీలో కేవలం 10 శాతం మాత్రమే ఖాళీలు ఉండగా, తెలంగాణలో 13 శాతం ఖాళీలు ఉన్నాయి. అలాగే పోలీసు అధికారుల్లో ఎస్టీ కోటాను పూర్తిస్థాయిలో భర్తీ చేసిన ఘనత ఏపీకి దక్కింది. పోలీసు శాఖలో ఎస్సీ అధికారుల ఖాళీలు ఏపీలో 10 శాతం ఉండగా, తెలంగాణలో 11 శాతం ఉన్నాయి. ఏపీ పోలీసు శాఖలో మహిళల భాగస్వామ్యం 22 శాతం ఉంది. ఇది దేశంలోని మిగిలిన రాష్ట్రాల కన్నా ఎక్కువ. తెలంగాణలో మహిళల భాగస్వామ్యం 9 శాతం మాత్రమే.

**ప్రథమ స్థానంలో నిలపడమే లక్ష్యం: చంద్రబాబు**

ప్రజలకు సత్వర న్యాయం అందించడంలో ఏపీని నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజలకు న్యాయ సహాయం, పోలీసింగ్ సహా వివిధ విభాగాల్లో ఏపీ దేశంలోనే రెండో స్థానంలో నిలవడంపై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. దేశంలో రెండో స్థానంతో ఏపీ కీలకమైన మైలురాయిని అందుకున్నా.. సంతృప్తి చెందడంలేదన్నారు. రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టే వరకు నిర్విరామంగా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

గత మూడేళ్లుగా పరిశీలిస్తే రాష్ట్రంలో ప్రతి మూడు కేసుల్లో ఒక కేసు పెండింగ్‌లో ఉంటోంది.

ఏపీలోని 58 శాతం పోలీసుస్టేషన్లలో మాత్ర మే ఒక్కటైనా సీసీ కెమెరా ఉంది. మిగిలిన పోలీసుస్టేషన్లలో సీసీ కెమెరాలు లేవు.

దేశవ్యాప్తంగా మిగిలిన పెద్ద రాష్ట్రాలతో పోలిస్తే హైకోర్టు, జిల్లా కోర్టుల్లో పోస్టుల ఖాళీలు ఏపీలోనే చాలా తక్కువగా ఉన్నాయి. హైకోర్టులో 19 శాతం, జిల్లా కోర్టుల్లో 12న్న ఖాళీలు మాత్రమే ఉన్నాయి.

న్యాయ సహాయానికి కేటాయిస్తున్న బడ్జెట్‌ను పూర్తిస్థాయిలో వినియోగించడంలో ఏపీ ముందంజలో ఉంది

# 334 రాజకీయ పార్టీలపై వేటు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం, రిజిస్టర్ అయిన పార్టీలు క్రమం తప్పకుండా ఎన్నికల్లో పోటీ చేయాల్సి ఉంటుంది. అయితే, 2019 నుంచి ఇప్పటివరకు ఈ 334 పార్టీలు ఏ ఎన్నికలోనూ తమ అభ్యర్థులను నిలబెట్టలేదు. అంతేకాకుండా, ఈ పార్టీలు రిజిస్ట్రేషన్ సమయంలో ఇచ్చిన చిరునామాలలో వాటి కార్యాలయాలు భౌతికంగా లేవని క్షేత్రస్థాయి పరిశీలనలో తేలిందని ఈసీ స్పష్టం చేసింది. ఈ రెండు కీలక నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకే వాటి గుర్తింపును రద్దు చేసినట్లు వివరించింది.ఈ ప్రక్షాళన చర్యకు ముందు దేశంలో మొత్తం 2,854 రిజిస్టర్డ్ గుర్తింపు లేని పార్టీలు ఉండేవి. తాజా నిర్ణయంతో 334 పార్టీలను జాబితా నుంచి తొలగించగా, ప్రస్తుతం వాటి సంఖ్య 2,520కి తగ్గింది. ఈ చర్య దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నమోదైన పార్టీలకు వర్తిస్తుంది.అయితే, ఈ నిర్ణయం కేవలం గుర్తింపు లేని, క్రియారహితంగా ఉన్న పార్టీలకు మాత్రమే వర్తిస్తుందని ఈసీ తెలిపింది. ప్రస్తుతం దేశంలో చురుకుగా ఉన్న 6 జాతీయ పార్టీలు, 67 రాష్ట్ర స్థాయి పార్టీల కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం ఉండదని స్పష్టం చేసింది. ఎన్నికల వ్యవస్థలో జవాబుదారీతనం పెంచేందుకు భవిష్యత్తులోనూ ఇలాంటి చర్యలు కొనసాగుతాయని ఎన్నికల సంఘం వర్గాలు సూచించాయి

# గేట్ వే ఆఫ్ హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

ఓఆర్ఆర్‌కు ఒక వైపున ఎకో థీమ్ పార్క్ అభివద్ధి చేసి మరోవైపున బాపూఘాట్ వైపు భారీ ఐకానిక్ టవర్ నిర్మించాలని చెప్పారు. అందుకు తగినవిధంగా డిజైన్లు రూపొందించాలని సీఎం అదేశించారు. ఓఆర్ఆర్‌కు ఒక వైపున ఉండే ఎకో థీమ్ పార్క్.. మరో వైపున నిర్మించే ఐకానిక్ టవర్‌కు చేరుకునేందుకు ప్రయాణా లకు వీలుగా ఎలివేటెడ్ గేట్ వే నిర్మించి దాన్ని 'గేట్ వే అఫ్ హైదరాబాద'గా డిజైన్ చేయాలని సూచించారు. బాపూఘాట్ చుట్టూ ఉన్న ఏరియాను వరల్డ్ క్లాస్‌జోన్‌గా అందరిని ఆకట్టుకునేలా డిజైన్ చేయాలని చెప్పారు. హిమాయత్‌సాగర్ దగ్గర అప్రోచ్ రోడ్డు నుంచి అత్తాపూర్‌వైపు వెళ్లేందుకు కొత్త ఫ్లైఓవర్ నిర్మించాలనీ, గాంధీ సరోవర్ చుట్టూ ఈ ఫ్లైఓవర్ కనెక్టివ్ కారిడార్‌లా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా గాంధీ సరోవర్‌కు చేరుకునేలా ఈ కనెక్టివిటీ ఉండాలన్నారు. గాంధీ సరోవర్ వద్ద నిర్మించే ఐకానిక్ టవర్ పరిస్థితులను బట్టి ప్రపంచంలోనే అత్యంత ఎత్తుగా నిర్మించాలని చెప్పారు.తాగునీటితోపాటు వరదనీటి నిర్వహణకు వీలుగా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ ఉండాలనీ, వివిధ దేశాల్లో అమల్లో ఉన్న ప్రాజెక్ట్ నమూనాలు పరిశీలించాలని సీఎం చెప్పారు. ఉస్మాన్‌సాగర్ హిమాయత్‌సాగర్ తాగునీటిని హైదరాబాద్ నగర అవసరాలు తీర్చేందుకు మరింత సమర్థంగా వినియోగించుకునేలా ప్లానింగ్ చేయాలన్నారు. స్థలం వథా కాకుండా మూసీ పరివాహక ప్రాంతం ఇరువైపులా అండర్‌గ్రౌండ్‌లో భారీగా వాటర్ స్టోరేజీ సంపు నిర్మించే సదుపాయాలు, అక్కడి నుంచి వాటర్ ట్రాన్స్‌పోర్ట్ జరిగేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. గాంధీసరోవర్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివద్ధి చేసే పనులకు వాటర్‌ఫ్లో స్టడీస్ పక్కాగా చేసుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. రెండు నెలల్లో టెండర్లు పిలిచేందుకు వీలుగా పనుల వేగం పెంచాలని ముఖ్యమంత్రి అధికారులను అదేశించారు.

## తెలంగాణలో ఎన్టీపీసీ

# రూ. 80 వేల కోట్ల ఫ్లోటింగ్ సోలార్ పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

సంస్థ ప్రతినిధులు వివరించారు.ఈ తరహా ప్రాజెక్టులు రాష్ట్రానికి శక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా.. పర్యావరణ పరిరక్షణతోపాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని ఎన్టీపీసీ స్పష్టం చేసింది. భూమి వినియోగం లేకుండా విద్యుత్ ఉత్పత్తి వంటి అనేక లాభాలను ఈ తరహా ప్రాజెక్టు లు అందిస్తాయని ముఖ్యమంత్రికి ఎన్టీపీసీ ప్రతినిధులు వివరించారు.పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో థర్మల్, జల విద్యుత్ ఉత్పత్తిపై ఆధారపడుతున్న తెలంగాణకు, ఈ పునరుత్పాదక ఇంధన పెట్టుబడులు కీలక మలుపు అవుతాయని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి ఎన్టీపీసీ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని పెద్ద రిజర్వాయర్లు, జలాశయాలు ఈ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులకు అనువైన వనరులుగా మారనున్నాయని నిపుణులు భావిస్తున్నారు.

# పులివెందుల జడ్పీ ఉప ఎన్నిక రగడ...

(మొదటి పేజీ తరువాయి)

పులివెందులలో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై ప్రత్యర్థులు దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఫిర్యాదులు చేసినా స్వీకరించకుండా, బాధితులనే భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. పోలీసులు పూర్తిగా అధికార పార్టీకి కొమ్ముకాస్తూ, శాంతిభద్రతలను గాలికొదిలేశారని వారు ధ్వజమెత్తారు. ఉప ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో పోలీసులు విఫలమయ్యారని వైసీపీ నేతలు విమర్శించారు. తమ నాయకులపై జరుగుతున్న దాడులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా చూడాలని వారు రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. పోలీసుల పక్షపాత వైఖరిపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని వారు కోరారు. ఈ ధర్నాతో ఎన్నికల సంఘం కార్యాలయం వద్ద కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# 6 పాక్ యుద్ధ విమానాలు కూల్చేశాం

**వాటిలో ఎఫ్-16లు కూడా ఉన్నాయి**

**ఎస్400 గేమ్ చేంజర్..**

**వైమానిక దళాధిపతి ఏపీ సింగ్**

బెంగళూరు, **ఆగస్టు 9రిపబ్లిక్ న్యూస్**

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో వాయుసేన కీలక పాత్ర పోషించిందని ఎయిర్‌చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. దాయాది దేశానికి చెందిన ఓ పెద్ద విమానం సహా 6 యుద్ధవిమానాలను నేలకూల్చామని చెప్పారు. ఉపరితలం నుంచి గగనతల లక్ష్యాలపై జరిపిన దాడుల్లో ఇదే అతి పెద్దదని పేర్కొన్నారు. బెంగళూరులో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో అమర్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ వైమానిక సామర్థ్యాన్ని దెబ్బతీశామన్నారు. పలు ఎఫ్16ఎస్ యుద్ధ విమానాలను నేలకూల్చడంతోపాటు, ఒక హ్యాంగర్‌ను కూడా ధ్వంసం చేశామని తెలిపారు. అదేవిధంగా ఒక పెద్ద విమానాన్ని కూడా కూల్చివేసినట్టు వెల్లడించారు. మానవ రహిత వైమానిక వాహనాలు సహా డ్రోన్లు, క్షిపణులను కూడా నేలమట్టం చేశామని, అవి భారత భూభాగంలోనే కూలిపోయాయని తెలిపారు. ప్రధానంగా సుక్కూర్ వైమానిక స్థావరంపై జరిపిన దాడిలో యూఏబీ హ్యాంగర్, రాడార్ వ్యవస్థను ధ్వంసం చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని వీడియోలను ప్రదర్శించి.. పాక్‌లోని సుక్కూర్ వైమానిక స్థావరం లో దాడి తర్వాత నెలకొన్న పరిస్థితిని వివరించారు. సర్గోధా స్థావరంలోని ఎఫ్-16ఎస్ యుద్ధ విమానాలపై జరిపిన దాడి గురించి వివరిస్తూ.. తన రిటైర్మెంట్‌కు ముందు లభించిన అవకాశంగా పేర్కొన్నా రు. ఇటీవల భారత ప్రభుత్వం సేకరించిన ఎస్-400 రక్షణ వ్యవస్థ గేమ్ చేంజర్ వంటిదన్నారు. పాక్ యుద్ధ విమానాలు, మానవ రహిత విమానాలను ఈ వ్యవస్థ బలంగా ఎదుర్కొంటుందని తెలిపారు. అంతేకాదు.. అసలు భారత వైమానిక రక్షణ వ్యవస్థలోకి పాక్ చొరబడే అవకాశం కూడా ఉండదన్నారు.



సైనిక కార్యకలాపాలలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్(సీడీఎస్) పదవి అనేక మార్పులు తీసుకువచ్చిందని ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. సీడీఎస్ అన్ని వేళలా అందుబాటులో ఉండి.. తమకు ఎన్నో సూచనలు చేస్తున్నారన్నారు. అనేక విషయాలను కలిసి చర్చించినట్టు తెలిపారు. అదేవిధంగా 'ఆపరేషన్ సిందూర్'లో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దొభాల్ కీలక పాత్ర పోషించారని చెప్పారు. భద్రతా దళాలు, ఇతర ఏజెన్సీలు సంయుక్తంగా ముందుకు నడిచేందుకు దోహద పడ్డారని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత వైమానిక శక్తి సామర్థ్యం అందరికీ తెలిసిందన్నారు.

'ఆపరేషన్ సిందూర్' విషయంలో కేంద్రం సుస్పష్టమైన రాజకీయ సంకల్పాన్ని ప్రదర్శించిందని అమ ర్ ప్రీత్ సింగ్ అన్నారు. అందుకే ఆపరేషన్ విజయవంతమైందన్నారు. వైమానికదళంపై ఎలాంటి నిబంధనలు పెట్టలేదని, తాము స్వేచ్ఛగా పని పూర్తి చేశామన్నారు. "సైనిక దళాలపై ఎలాంటి నిబంధనలు పెట్టలేదు. స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. మేం స్వేచ్ఛగా వ్యవహరించాం. స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకున్నాం. పక్కా ప్రణాళికలు రూపొందించుకున్నాం. రాజకీయ సంకల్పం సుస్పష్టంగా ఉండడం మరింత కలిసి వచ్చింది. అందుకే ఆపరేషన్ సిందూర్ విజయవంతమైంది" అని అన్నారు.

## కస్తూరిబాయ్ స్కూల్, హై స్కూలో అదనపు గదుల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలి





**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 9, (రిపబ్లిక్ న్యూస్)**ఓర్వకల్లు మండలంలో సిపిఎం పార్టీ చేపట్టిన స్కూల్ల పర్యటనలో భాగంగా కస్తూరిబాయ్ స్కూల్, హై స్కూల్ లో నూతనంగా నిర్మిస్తున్న భవనాలను పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్తూరిబాయ్ స్కూల్లో, హైస్కూల్లో విద్యార్థులకు సరిపడాగదులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గదుల నిర్మాణం కొరకు పనులు జరుగుతున్నాయని వాటిని నాణ్యత తో నిర్మాణం పనులు చేపట్టాలని త్వరగా పనులు పూర్తి చేసి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జి శ్రీధర్, ఎస్ మధుసూదన్, టి మల్లేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

## నిరుపయోగంగా మరుగుదొడ్లు



**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 9, (రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండలంలోని హుసేనాపురం గ్రామ గడివేముల వెళ్లే దారిలోబస్టాండ్ సమీపంలోని జంగాల పేటలో మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి దీంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని ఈ మరుగుదొడ్లు గతంలో గ్రీన్ కో అధికారులు నిర్వహించారు అయితే కొంతకాలంగా ఉపయోగించకపోవడంతో అవి నిరుపయోగం మారాయి ఈ విషయాన్ని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని అక్కడ ఉన్న చుట్టుపక్కల మహిళలు ఆరోపిస్తున్నారు, అధికారులు స్పందించి మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని మహిళలు కోరుతున్నారు

## రాష్ట్రస్థాయి అండర్ 19 చేసే పోటీలు విజయవంతంగా ముగిశాయి






**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 9 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలులో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి అండర్ 19 చెస్ పోటీలు విజయవంతంగా ముగిసాయి. ఈ పోటీలలో నలుగురు బాలురు ,నలుగురు బాలికలు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బాలుర నుంచి సాత్విక్ కోనసీమ జిల్లా దుర్గేష్ గుంటూరు ఆదిత్య ఎన్టీఆర్ జిల్లా షణ్ముఖ రెడ్డి ఈస్ట్ గోదావరి బాలికల విభాగం నుంచి శ్రావ్య శ్రీ అనకాపల్లి హిమ తేజస్విని నెల్లూరు బిల్వ నిలయ, త్రిపురాంబిక తిరుపతి జిల్లా జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.బహుమతుల ప్రధాన కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ శ్రీమతి డోలా మేడం జిల్లా సెక్రెటరీ కామిశెట్టి శ్రీనివాస్ గారు చీఫ్ ఆర్బిటార్ రామ సుబ్బారెడ్డి గారు టోర్నమెంట్ డైరెక్టర్ గోవింద జీయర్ బహుమతులను అందించారు.

## జిల్లా ప్రొహిబిషన్ .. ఎక్సైజ్ అధికారుల దాడులు

### మాజీ ఆర్మీ అధికారి ఇంట్లో లెక్కకు మించిన ఆర్మీ మద్యం బాటిల్



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 9)** జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎం. సుధీర్ బాబు ఆదేశాల మేరకు ఈరోజు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ నేరముల నిమిత్తం కర్నూలు పరిసర ప్రాంతాలలో దాడులు చేస్తూ ఉండగా రాబడిన సమాచారం మేరకు తిరుమలగిరి టౌన్ షిప్ వద్ద నగేష్ రావు మాజీ ఆర్మీ అధికారి ఇంటిలో ఆర్మీ లిక్కర్ ఉందన్న సమాచారం మేరకు అతని ఇంటిని తనిఖీ చేయగా సుమారు 53 బాటిళ్లు ఉండినవి వాటిని పరిశీలించగా ఆర్ముడు పేరా మిలిటరీ ఫోర్సెస్ ఆర్మీ పర్సనల్ కు మాత్రమే అమ్మబడును అని ఉంది. కావున వీటిని ఎక్కడి నుంచి తీసుకొని వస్తున్నారు అని అడగగా బెంగళూరులోని ఆర్మీ క్యాంటీన్ నందు తీసుకొని ఇక్కడ అధిక రేటుకు అమ్మడం కొరకు తెచ్చినట్లుగా పేర్కొన్నాడు. కావున వాటిని పరిశీలించి చూడగదివాస్ విస్కీ 18బ్లాక్ డాగ్ గోల్డ్ 12. బ్లాక్ డాగ్ బ్లాక్ 12. రాక్ఫోర్డ్ 11. మొత్తం 53 బాటిళ్లు ఉండినవి. వాటిని సీజ్ చేసి స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్కు పంపడమైనది. ఈ దాడులలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్, ఎస్సై రెహానా బేగం సిబ్బంది రామలింగ, చంద్రపాల్, మధు కిషోర్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఈ ఎస్ టి ఎఫ్ రాజేంద్రప్రసాద్ ఎస్ఐ ఇంద్ర కిరణ్ తేజ సిబ్బంది రాణి,బషీర్,లాలప్ప తదితరులు ఉమ్మడిగా దాడులు చేసి పట్టుకోవడం జరిగినది.

## ,,సూపర్ స్టార్ మహేష్ బాబు 50 వా సంవత్సరాలుపుట్టినరోజు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్న అభిమానులు

**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 9**
సూపర్ స్టార్ మహేష్ బాబు 50 వా పుట్టినరోజు జరుపుకుంటున్న కుప్పం నియోజకవర్గంలో తిరుపతి గంగమ్మ దేవాలయం నందు భారీగా పుట్టినరోజు వేడుకలను గుర్తు చేసుకుంటూ సూపర్ స్టార్ మహేష్ బాబు ఎంతోమంది చిన్నారులకు ఆరోగ్యవంతమైన గుండె ఆపరేషన్లు మరియు తన జీవితాన్ని తన సంపాదనలో అనేక మందికి వైద్యం అందిస్తూ అనేక మంది మనసులో స్థిరస్థాయిగా నిలిచిపోయిన సూపర్ స్టార్ మహేష్ బాబు గారి పేరున దేవాలయంలో అర్చన జరిపించి అనేక మందికి ఆహారాన్ని పంచిపెట్టిన మహేష్ బాబు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగినది



## కేంద్ర సాయిధ బలగాల కవాతు (రాపిడ్ యాక్షన్ ఫోర్స్) ర్యాలీ .



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 9)**
శాంతియుత వాతవారణం, ప్రజలకు మేము ఉన్నామనే భరోసా కల్పించేదుకే ఈ ర్యాలీ.
జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు శనివారం కర్నూలు పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజలకు మేము ఉన్నామనే భరోసా కల్పించేదుకే వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు కేంద్ర సాయుధ బలగాలు , కర్నూలు పట్టణ పోలీసులు కలిసి కవాతు నిర్వహించారు.
కర్నూలు కలెక్టరేట్ నుండి రాజ్ విహార్, కిడ్స్ వరల్డ్ , పూల బజారు, గాంధీ చౌక్ , మించిన్ బజార్, కాంగ్రెస్ ఆఫీసు మీదుగా కొండారెడ్డి బురుజు వరకు ర్యాలీ నిర్వహించారు.
స్నేహ పూర్వక వాతావరణం నెలకొల్పెందుకు, ప్రజలకు ఇబ్బందులు, సమస్యలు ఎదురైతే తక్షణ సాయం అందిస్తామని, రానున్న వినాయకచవితి , స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.



ఈ ర్యాలీ లో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కమాండెంట్ శ్రీ విజయ్ కుమార్ వర్మ, అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ పాపరావు కీర్తి, ఇన్ స్పెక్టర్లు బి. రాజు, భారతి, కర్నూలు పట్టణ సిఐలు నాగరాజ రావు, శేషయ్య , మన్సురుద్దీన్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్సు సిబ్బంది పాల్గొన్నారు.

## జిజిహెచ్ లో అరుదైన శస్త్ర చికిత్సలు

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 09 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జిజిహెచ్) లో , శస్త్రచికిత్స రెండవ విభాగం లో ఇటీవల రెండు అరుదైన శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. బేతంచర్లకు చెందిన సుమలత (25), గత 4 సంవత్సరాలుగా తరచూ రక్త వాంతులు, అధిక మాసిక రక్తస్రావం, ప్యాన్సైటోపెనియా కారణంగా పునరావృత రక్త మార్పిడి తీసుకుంటూ వచ్చారు. గతంలో ఈవిఎల్ బ్యాండింగ్ చేయించుకున్న ఈమెకు 15-07-2025 న ఆసుపత్రిలో చేర్పించారు. 24-07-2025 న స్ప్లీనెక్టమీ అనంతరం స్ప్లీనోరెనల్ షంట్ శస్త్రచికిత్స చేశారు. ఆపరేషన్ తరువాత ఎలాంటి సమస్యలు



రాకుండా 09-08-2025 న డిశ్చార్జ్ చేశారు.అదేవిధంగా గోనెగండ్ల కు చెందిన రంగస్వామి (53), మద్యపానం అలవాటు కలవారు. తరచూ కడుపునొప్పితో బాధపడుతూ, క్రానిక్ కేల్సిఫిక్ పాంక్రియాటైటిస్గా నిర్ధారణ అయింది. ఈయనను 26-06-2025 న ఆసుపత్రిలో చేర్పించారు. 29-06-2025 న లాటరల్ ప్యాంక్రియాటికో-జెజునోస్టమీ చేశారు. శస్త్రచికిత్సలో పాంక్రియాస్లో సుమారు 10 రాళ్లు, అతిపెద్దది 3x2 సెంటీమీటర్ల పరిమాణంలో ఉండటం వంటి అరుదైన అంశం గుర్తించారు. 05-07-2025 న శస్త్రచికిత్స అనంతర సమస్యలు లేకుండా డిశ్చార్జ్ అయ్యారు.ఈ శస్త్రచికిత్సలను ప్రొఫెసర్ డాక్టర్ రామకృష్ణ నాయిక్ నిర్వహించారు. వీరికి తోడుగా ప్రొఫెసర్ డాక్టర్ జయరాం , అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సబీరా , అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రణీత్, డాక్టర్ ప్రశాంతి మరియు పీజీలు కూడా శస్త్రచికిత్స బృందంలో భాగమయ్యారు. అనస్థీషియా బృందంలో ప్రొఫెసర్ మరియు హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ విశాల , ప్రొఫెసర్ డాక్టర్ సుధీర్ , అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణలత , అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సంజీవ్ కుమార్ ఉన్నారు.

## అన్న చెల్లమ్మ ల ప్రేమకు ప్రతీక రాఖీ పౌర్ణమి

### పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఘనంగా రక్షాబంధన్ వేడుకలు





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9 (రిపబ్లిక్ న్యూస్ )**
రాఖీ పౌర్ణమి సందర్భంగా పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా అన్న చెల్లమ్మ లు రాఖీ పౌర్ణమి ఘనంగా జరుపుకున్నరు శ్రావణ పూర్ణిమనే రాఖీ పౌర్ణమి , జంధ్యాల పౌర్ణమి పేర్లతో పిలుస్తారు.అన్న చెల్లమ్మల అనుబంధానికి ప్రేమకు ప్రతీక గా రాఖీ పౌర్ణమి అక్క లు చెల్లమ్మ లు అన్నయ్య లకు తమ్ముళ్లకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకున్నారు వాస్తవానికి భారతదేశంలో రాఖీపౌర్ణమి లేదా రక్షాబంధన్ ఎపుడు ప్రారంభమైందో, ఎలా ప్రారంభమైందో తెలిపే నిర్దిష్ట సాక్ష్యాలు లేవు. కానీ, పురాణాలలో మాత్రం దీనిపై వివిధ రకాల కథలు ఉన్నాయి. వృతాసురుడితో యుద్ధం చేస్తున్నప్పుడు ఇంద్రుడు ఓడిపోయే పరిస్థితి వచ్చింది. అప్పుడు తన భర్తకు విజయం చేకూరాలని కోరుతూ ఇంద్రుని భార్య శచీదేవి ఓ పవిత్రమైన దారాన్ని మంత్రించి అతడి కుడిచేతి మణికట్టుకి కట్టింది. దీంతో ఆయన రాక్షసులను ఓడించి, విజయం సాధించారని అలా రాఖీ పుట్టిందని చెబుతారు అలానే అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ.సాధారణంగా జంధ్యాన్ని ధరించేవారు ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు.ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రీ పూజచేసి కొత్త య్ఞపవీతాన్ని ధరించి పాతది తీసివేస్తారు .

## తడ్కల్ లో 14న ఆగస్టు వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల మహా గర్జన సభ

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 10రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ కు రాక ..వృద్ధులు వితంతువులు మరియు వికలాంగుల. పెన్షన్ పెంపుకై దేవి ఫంక్షన్ హాల్ తడ్కల్ లో తలపెట్టిన 14 ఆగస్టు న వికలాంగుల,మరియు చేయూత, పెన్షన్,దారుల మహాగర్జన సన్నాహక సదస్సు నారాయణఖేడ్ మరియు జహీరాబాద్, జుక్కల్, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల పెన్షన్ దారులు స్వచ్ఛందంగా రావాలని సంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జ్ రామవరపు శ్రీనివాస్ మాదిగ పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఎంజేఫ్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ మాదిగ , సంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ జంఘ్గి జాన్ మాదిగ,ఎమ్మార్పీఎస్ నారాయణఖేడ్ కన్వీనర్ అలిగే జీవన్ మాదిగ,ఎమ్మార్పీఎస్ తడ్కల్ క్లస్టర్ అధ్యక్షులు లాల్ కుమార్ మాదిగ, కోశాధికారి ఎర్రోళ్ల డేవిడ్ మాదిగ కార్యదర్శి గంగారాం మాదిగ, ఘనపూర్ ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల మనోహర్ , జంఘ్గి(బి) ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి తుకారాం మాదిగ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు సల్మాన్ మాదిగ ,రాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.d



## చిన్నారులతో రాఖీ కట్టించుకున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

### నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 10రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంకల్హేర్ మండలం ఖానాపూర్ వారి స్వగ్రాములో రాఖీపూర్ణిమ సందర్భంగా చిన్నారులు నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి లి ఇంటిదగ్గర వారికి రాఖీని కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు బాలరాజు, అటెండర్ సాయిలు, బ్రహ్మం, వెంకట్ తదితరులు ఉన్నారు.





## బీహార్ రాష్టం లో రూ. 60 లక్షల ఓట్ల తొలగింపు తో సీపీఎం ఆందోళన



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 10రిపబ్లిక్ న్యూస్**
బీహార్ రాష్ట్రంలో రూ. 60 లక్షల ఓట్లను తొలగించారని ఆరోపిస్తూ సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో శనివారం నిరసన చేపట్టారు. జిల్లా కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ బీహార్ లో బీజేపీని గెలిపించేందుకే కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్లను తొలగించిందని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా గెలవాలన్న చిత్తశుద్ధి బీజేపీకి లేదని ఆయన విమర్శించారు.

## మెదక్ కలెక్టర్ కు రాఖీ కట్టిన కస్తూరిబా గాంధీ విద్యార్థులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 10రిపబ్లిక్ న్యూస్**
మెదక్ జిల్లా.టేక్మాల్ మండలం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. అక్కడ బాలికలు కలెక్టర్ కు రాఖీ కట్టారు. బాలికలకు దీవెనలు అందించారు. సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతీకగా రాఖీ పండుగ నిలుస్తుందని అన్నారు. ఇది సాధారణంగా సోదరీమణులు తమ సోదరులైన అధికారులకు రాఖీ కట్టి, వారి రక్షణ కోసం ప్రార్థించే ఒక కార్యక్రమం అని వివరించారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ ప్లాంట్లు.. వారం రోజుల్లో ప్రతిపాదనలు!జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 10రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాల వివరాలను వారం రోజుల్లోగా పంపించాలని కలెక్టర్ ప్రావీణ్య మండల స్థాయి అధికారులను ఆదేశించారు. శనివారం క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు అధికారులు ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.



# ఎటువంటి కలుషితం లేని వారు గిరిజనులు

## సంకల్పంతో గిరిజనులు ఎదగాలి - ప్రతి ఒక్కరు తమ పిల్లలను బడికి పంపించాలి - చదువుతోనే గుర్తింపు -జిల్లా రెవెన్యూ అధికారి మలోల





**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 09,(రిపబ్లిక్ న్యూస్):** స్వదేశీయులకు సంబంధించి భారతీయులలో ఇంకా కలుషితం లేని వారు ఉన్నారంటే వారే గిరిజనలుని జిల్లా రెవిన్యూ అధికారి మలోల పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం అనంతపురం పట్టణంలోని గిరిజన భవనం నందు ఆర్ డి ఓ కేశవనాయుడు, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి శ్రీనివాసరావు,
ఆర్ యం ఓ. డాక్టర్ హేమలత, తహశీల్దార్ హరి కుమార్, ట్రైకా డైరెక్టర్ రమేష్ నాయక్, డి వి యం సి సభ్యులు చిరంజీవి, మోహన్,సాకే గోవింద్, జిల్లాలోని గిరిజన సంఘాల నాయకులు కేశవ నాయక్, వీరంజనేయులు, రాజు నాయక్ లతో కలసి నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి మలోల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ... స్వదేశీయులకు సంబంధించి ఎటువంటి కలుషితం లేని వారు ఇంకా భారతీయులు ఉన్నారంటే వారే గిరిజనలుని తెలిపారు.ప్రపంచంలో ఉన్న ఆదివాసులు (గిరిజనులు) సమాజంలో ఆర్థిక అభివృద్ధికి నోచుకోక వారి హక్కులకు, సాంస్కృతి సాంప్రదాయాలకు భంగం కలుగుతుందని, వీరిని సమాజానికి దూరంగా నెట్టివేయబడుచున్నారని తమ సర్వేల ద్వారా గ్రహించిన ఐక్యరాజ్యసమితిలోని మానవ హక్కుల, రక్షణ సబ్ కమిషన్ 1982వ సంవత్సరంలో ఒక ప్రతిపాదన చేయడం జరిగిందన్నారు. మానవ హక్కుల , రక్షణ సబ్ కమిషన్ నివేదిక ఆధారంగా 1994 డిసెంబర్ 23న, ఈ విషయంపై తిరిగి సమావేశం నిర్వహించి, ఆ సమావేశంలో ఆదివాసి హక్కుల పరిరక్షణ కొరకు అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవమును ప్రతి సంవత్సరం ఆగస్టు 9న నిర్వహించాలని తీర్మానించి ఆమోదముద్ర వేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని దేశాలలోని ఆదివాసుల మానవ హక్కుల పరిరక్షణ, పర్యావరణ, అభివృద్ధి, విద్య, వైద్య రంగాలలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి సహకారం అందించడమే "అంతర్జాతీయ ఆదివాసి" యొక్క ప్రధాన ఉద్దేశంని
ఆటు వంటి నిజమైన భారతీయులను ఈరోజు గౌరవించడం కోసం ప్రపంచ ఆదివాసి దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.స్వాతంత్ర్య సమరంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తొలి వీరులు గిరిజనులన్నారని తెలిపారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత భారత రాజ్యాంగంలో గిరిజనులకు పొందు పరిచిన హక్కులు చట్టాల కు అనుగుణంగా గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని తెలిపారు.
గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించి హక్కులకు భంగం కలిగిన వారికి ఆన్యాయం జరిగిన గిరిజనులకు న్యాయం చేయడానికి ఎస్ టి కమిషన్, మానవ హక్కుల కమిటీ, జిల్లాలో అయితే ఎస్ సి ఎస్ టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు పరుస్తుందని వాటిని అట్టడుగు స్థాయిలో ఉన్న గిరిజనుల వద్దకు తీసుకువెళ్లి వాటిని ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి గిరిజనులు అన్ని విధాలుగా చైతన్య పరచడానికి అధికారులు కృషి చేస్తున్నారని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఉపయోగించుకోవడానికి గిరిజనులు ముందుకు రావాలని వారికి సూచించారు. ఎవ్వరో వస్తారు ఏదో చేస్తారని చూడకుండా ఒక సంకల్పంతో గిరిజనులు ఎదగాలని గిరిజనులకు చూచించారు. ముఖ్యంగా గిరిజన ప్రజలు ప్రతి ఒక్కరు తమ పిల్లలను చదివించుకోవలన్నారు.మనిషి జీవితం లో ఉన్నత స్థాయికి వెళ్ళడానికి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి సమాజంలో గౌరవ పొందడానికి చదువు ఒక్కటే మార్గమని ప్రతి ఒక్కరు కూడా తమ పిల్లలను బడులకు పంపించి చదివించుకోవాలన్నారు. విద్యార్థులు బాగా చదివి డాక్టర్లు, ఇంజనీర్లు, పారిశ్రామికవేత్తలుగా ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య, ఆహారం, దుస్తుల వంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.
ప్రతి సోమవారం జిల్లా కేంద్రం నందు పి జి ఆర్ ఎస్ ద్వారా వారి సమస్యల అర్జీలను స్వీకరించి వెంటనే సమస్యలు పరిష్కరించడానికి సంబంధిత అధికారులు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘాల నాయకులు మాట్లాడుతూ... జిల్లా కేంద్రంలో ఏకలవ్య విగ్రహం ఏర్పాటు చేయుటకు స్థలం కేటాయించాలని,జిల్లాలో అట్రాసి కేసుల కు సంభందించి గిరిజనులకు పరిహారం చెల్లించడం లేదని,ఎస్ టి సబ్ ప్లాన్ నిధులు ఎస్ టి ల అభివృద్ధికి ఉపయోగించాలని, జిల్లా లో గిరిజన గురుకుల పాఠశాలలో అనేక మైన సమస్యలు ఉన్నాయాని, జిల్లా అధికారు వెళ్లి పరిశీలించి సమస్యలను పారిష్కరం చేయాలని.ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని,ఇంకా గ్రామస్థాయిలో చాలా వరకు సమస్యలు ఉన్నాయని, అధికారులు గిరిజనుల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు విన్నవించారు.
గిరిజన సంఘాల నాయకులు చెప్పిన సమస్యలను నోట్ చేసుకోవడం జరిగిందని ప్రభుత్వము, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిశీలించి సమస్యలను పరిష్కరం చేయుటకు చర్యలు తీసుకుంటామని డి ఆర్ ఓ వారికి చూచించారు.

అంతకు ముందు జ్యోతి ప్రజ్వాలన చేసి డాక్టర్ బి ఆర్.అంబెడ్కర్ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు,ఏకలవ్య, గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్కూల్ పిల్లలు చేసిన సాంస్కృతిక, గిరిజన నృత్యాలు అందరిని



అలరించాయి.కార్యక్రమంలో పాల్గొన్న గిరిజన సంక్షేమ సంఘాల నాయకులను డి ఆర్ ఓ ఘనంగా శాలవులతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పర్యవేక్షకులు సురేష్, గిరిజన సంఘాల నాయకులు శ్రీరాములు, అశోక్ నాయక్, సాకే. ముసలయ్య నాయక్,సాకే.వీరాంజనేయులు, ఎస్.కె.మహేష్ నాయక్, శివ శంకర నాయక్,పోల వీరంజనేయులు, పి.మహేష్,జి.మల్లికార్జున్ నాయక్,సురేష్ నాయక్,వెంకటప్ప,జయరాం నాయక్,శ్రీనివాసులు నాయక్,రాజు నాయక్,గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది,స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# 14 నెలల్లో రూ.1.75కోట్లు సీఎంఆర్ఎఫ్ నిధులు

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**అర్బన్ కార్యాలయంలో 6 మందికి 6.47లక్షలు చెక్కులు అందజేత**



**అనంతపురం సంక్షేమం, ఆగస్టు 09, (రిపబ్లిక్ న్యూస్):** కూటమి ప్రభుత్వం ఏర్పడిన 14 నెలల కాలంలోనే ఒక్క అర్బన్ నియోజకవర్గానికే రూ.1.75 కోట్లు సీఎంఆర్ఎఫ్ నిధులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంజూరు చేశారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం ఆరు మందికి రూ.6.50 లక్షలు చెక్కులు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే దగ్గుపాటికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ... నగరంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారని అడిగిన వెంటనే సాయం చేస్తున్నారని అన్నారు. గత ఐదేళ్ల కాలంలో జగన్మోహన్ రెడ్డి ఒకరికి కూడా ఇలాంటి సాయం చేయలేదని విమర్శలు చేశారు. ఆయన పాలనలో ఎక్కడ చూసినా గుంతలు రోడ్లు కనిపించేవని కానీ ప్రస్తుతం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు మరమ్మతులు చేశారన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా లక్షకు పైగా ఇళ్ల వద్దకు మేము వెళ్లామని ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించామన్నారు. తొలి సంతకం ద్వారానే ఐదు కీలక హామీలు నెరవేర్చడంతో పాటు రూ .47 వేల కోట్ల రూపాయలు బీసీలకు కేటాయించారన్నారు.రూ.10 వేల కోట్ల రూపాయలు తల్లికి వందనం ద్వారా అందించారన్నారు. రైతు సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ కింద ఒక్కో రైతుకు రూ. 7 వేల రూపాయలు అందించినట్లు వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రానికి రూ .9.50 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చి రూ . 8.5 0లక్షల ఉద్యోగాలు కూడా ఇప్పటికే ఇచ్చారన్నారు. 2027 కి పోలవరం పూర్తి చేస్తామని అమరావతిని ప్రపంచంలోనే ఒక ఆదర్శ రాజధానిగా తీర్చిదిద్దుతామన్నారు. మరో నాలుగేళ్లలో రాష్ట్రంలో మరింత అభివృద్ధి సంక్షేమాన్ని చూస్తారన్నారు. అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో హంద్రీనీవా కాల్వను 1800క్యూసెక్కుల నుంచి 3600 క్యూసెక్కులకు సామర్థ్యాన్ని పెంచారన్నారు. 100 రోజుల్లోనే ఈ పనులు పూర్తి చేసి రికార్డు సృష్టించారన్నారు. అర్బన్ నియోజకవర్గంలో సమస్యకు కూడా ముగింపు పలబోతున్నామని అక్టోబర్ రెండు నాటికి అక్కడ చెత్త లేకుండా చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బుగ్గయ్య చౌదరి, అనంతపురం ప్రభుత్వ కోనంకి గంగారామ్, అహ్మద్, కడియాల కొండన్న, చేపల హరి, సైఫుద్దీన్, గోపాల్ గౌడ్, మల్లెల దుర్గేష్, నెట్టెం బాలకృష్ణ, టైలర్ సీనా, రామకృష్ణ, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# పరిటాల వారి ఇంట రక్షాబంధన్ సందడి

**తన సోదరులకు రాఖీ కట్టిన ఎమ్మెల్యే పరిటాల సునీత**

**మాస్టర్ పరిటాల రవీంద్రకు రాఖీ కట్టిన సోదరీమణులు**

**తన జీవితంలో సోదరుల సహకారాన్ని మరువలేనన్న సునీత**




**అనంతపురం,రాప్తాడు, ఆగస్టు 09,(రిపబ్లిక్ న్యూస్):**ఎమ్మెల్యే పరిటాల సునీత ఇంట రక్షా బంధన్ సందడి కనిపించింది. నగరంలోని తన నివాసంలో కుటుంబసభ్యులతో కలిసి రాఖీ పౌర్ణమి ఘనంగా జరుపుకున్నారు. సోదరులు ధర్మవరపు బాలాజీ, మురళీ, కిరణ్, రాజా తదితరులకు ఎమ్మెల్యే సునీత రాఖీలు కట్టారు. మిఠాయిలు తనిపించి తన ప్రేమను చాటుకున్నారు. సోదరులు ఎమ్మెల్యే సునీత పాదాలకు నమస్కారం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే కార్యాలయ సిబ్బంది, గన్ మెన్లకు రాఖీ కట్టారు. మాస్టర్ పరిటాల రవీంద్రకు సోదరీమణులు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత నియోజకవర్గ ప్రజలకు, పరిటాల అభిమానులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వీరంతా ఒక ఎమ్మెల్యేగానే కాకుండా సోదరిగా భావించి ప్రతి క్షణం నా వెంట నడుస్తుంటారన్నారు. రాజకీయాల్లోకి ఇంత ధైర్యంగా నిలబడ్డానంటే ప్రజాభిమానంతో పాటు ఇలాంటి సోదరుల సహకారమేనన్నారు. ప్రతి ఇంట్లో మహిళకు రక్షణగా ఒక సోదరుడు ఉండటం అదృష్టమన్నారు. రాష్ట్రంలో ప్రతి ఆడబిడ్డ సంరక్షణ, సంక్షేమం కోసం కూటమి ఆధ్వర్యంలోని ఈ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# మంచి విజ్ఞానాన్ని వినోదాన్ని అందించే గ్రంథాలను ప్రజలకు అందించండి

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,**




**శ్రీ సత్యసాయి, పుట్టపర్తి, ఆగస్టు 09, (రిపబ్లిక్ న్యూస్):** అప్పన్న గారి వెంగన్న రచించిన కొత్తచెరువు సమగ్ర చరిత్ర పరిశోధనాత్మక గ్రంథం ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడించారు.ప్రజలకు ఉపయోగపడే విధంగా మంచి విజ్ఞానాన్ని వినోదాన్ని అందించే గ్రంథాలను రచించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి రచయితలను కోరారు. కొత్తచెరువు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో కొత్తచెరువు చెందిన రచయిత రిటైర్డ్ విశ్రాంత ఉపాధ్యాయులు అప్పన్న గారి వెంగన్న రచించిన కొత్తచెరువు సమగ్ర చరిత్ర పరిశోధనాత్మక గ్రంధాన్ని శనివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ... 30 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిగా విద్యారంగానికి అత్యంత కృషి చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు వెంగన్న ఎంతో అనుభవంతో కొత్తచెరువు సమగ్ర చరిత్ర గ్రంథాన్ని ప్రజలకు ఉపయోగపడేలా రచించారని కొనియాడారు. ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా మంచి విజ్ఞానం, వినోదం కలిగించే మరెన్నో గ్రంథాలను తయారు చేయాలని ఎమ్మెల్యే కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ... భావితరాలకు ఉపయోగపడే విధంగా కొత్తచెరువు సమగ్ర పరిశోధనాత్మకమైన గ్రంథం అని కొనియాడారు. ఇలాంటి గ్రంథాల వల్ల కొత్తచెరువుకు పూర్వ వైభవం రావాలన్నారు. పుట్టపర్తికి తీసిపోనీ విధంగా కొత్తచెరువు అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. కొత్తచెరువు అంటే ప్రతి ఒక్కరికి గుర్తుండాల్సిన అంశం ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ను పదవీచితుడిని చేసినప్పుడు మహా ఉద్యమం ఈ ప్రాంతం నుంచి ప్రారంభమైందని గుర్తు చేశారు. ఈ ఉద్యమ పేరుతో ఇందిరాగాంధీ లాంటి రాజకీయ మేధావులు కూడా ఈ గడ్డ పోరాటానికి తలవంచి మళ్లీ ఎన్టీ రామారావును ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టే విధంగా ప్రజలు మద్దతు పలికారని పేర్కొన్నారు .అందుకే కొత్తచెరువు అంటే తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని ఎల్లప్పుడూ ఈ ప్రాంత ప్రజలపై ఎనలేని ప్రేమాభిమానాలు గుర్తుండేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నారా లోకేష్ కు ఈ కొత్త చెరువు పై ప్రత్యేక అభిమానం ఉందని గుర్తు చేశారు. గత నెలలో కొత్తచెరువు పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యేకంగా ఈ విషయాన్ని గుర్తు చేశారని పేర్కొన్నారు. కొత్తచెరువు సమగ్ర చరిత్రలో బుక్కపట్నం చెరువు కొత్తచెరువు దేవాలయాలు , మఠాలు , విద్యా వ్యవస్థల వంటి వాటిపై విశ్లేషణాత్మక చరిత్రను అందించిన అప్పన్న గారి వెంగన్నకు ప్రత్యేక అభినందనలు అలాగే ఈ ప్రభుత్వ విద్యాసంస్థలకు తలదాత రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రామప్ప గారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కొత్తచెరువు సమగ్ర చరిత్ర పరిశోధనాత్మక గ్రంథాలను మాజీ మంత్రి ,ఎమ్మెల్యే పల్లె సింధూర చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రచయిత అప్పన్న గారి వెంగన్న ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,ఎమ్మెల్యే పల్లె



సింధూర రెడ్డి శాలువతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ప్రధానోపాధ్యాయులు గోపాల్, ప్రధానోపాధ్యాయులు శివయ్య రామకృష్ణయ్య నాగేంద్రప్రసాద్, బెంగళూరు సుబ్బయ్య పీవీ రాజీవ్ టిడిపి జిల్లా కార్యవర్గ సభ్యులు సాలక్క గారి శ్రీనివాసులు పట్టణ కన్వీనర్ వలపు శ్రీనివాసులు సూర్యనారాయణ ,ప్రకాష్ ,లక్ష్మీనారాయణ రెడ్డి ,భాగ్య ,తదితరులు పాల్గొన్నారు.



# రేపు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

**జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**



**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 09,(రిపబ్లిక్ న్యూస్):** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.
అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి **Meekosam.ap.gov.in** (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈనెల 11వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ. ఈనెల 11వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జి జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అక్రమ కేసులో అరెస్ట్ అయిన ఎంపీ మిథున్ రెడ్డి కి తొందరగా బెయిల్ రావాలి

### : చౌడేపల్లి మండల నాయకులు



**పుంగనూరు ప్రతినిధి, 09 ఆగస్టు (రిపబ్లిక్ న్యూస్)** రాజంపేట పార్లమెంటరీ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డికి బెయిల్ రావాలని చౌడేపల్లి మండలం,వెంగళపల్లి పంచాయతీకి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు రాజనాల బండ శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో అభిషేకం చేసి 101 టెంకాయలు కొట్టినారు. మీరు మాట్లాడుతూ అక్రమ మద్యం కేసులో అరెస్టు చేసి 22 రోజులుగా రాజమండ్రి సెంట్రల్ జైల్లో లో పెట్టారు. ఇది కక్షపూరితంగా పెట్టినదని ఇలాంటి కేసులకు పెద్దిరెడ్డి గారి ఫ్యామిలీ ఎప్పుడూ భయపడదని పెద్దాయన గారి ఫ్యామిలీ ప్రజల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తారని,నమ్ముకున్న ప్రజలు కోసం ఎల్లప్పుడు తోడుగా ఉంటారని,ఎంపీ మిథున్ రెడ్డి గారు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం రెడ్డి, జడ్పిటిసి దామోదర్ రాజు, మాజీ బోయకొండ చైర్మన్ మిద్దింటి శంకరనారాయణ, మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ,మండల ఉపాధ్యక్షులు వెంకటరమణ,మాజీ సింగల్ విండో అధ్యక్షులు రవిచంద్ర రెడ్డి, సర్పంచులు ఎం.ఓబుల్ రెడ్డి, షంషీర్, మాజీ బోయకొండ మేంబర్లు వి.శంకరప్ప, ఎస్ పవన్ కుమార్, వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీరాములు, రమేష్ రెడ్డి, నాయకులు సుబ్రహ్మణ్యం రాజు, జిఆర్ఎస్ రమణ, అనుప్రియ, వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ప్రజాసంఖ్యలో పాల్గొన్నారు.

# ఫొటోగ్రఫీ పోటీలకు అనూహ్య స్పందన

- ప్రతి ఛాయాచిత్రమూ కళాత్మక సందేశమే
- విజేతలను ఎంపిక చేసిన న్యాయనిర్ణేతలు
- ఈ నెల 19న బహుమతుల ప్రదానం, ఫొటోగ్రాఫర్లకు సత్కారం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు 9 (రిపబ్లిక్ న్యూస్)** ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం (ఆగస్టు 19) సందర్భంగా నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీలకు ఫొటోగ్రాఫర్ల నుంచి అనూహ్య స్పందన లభించిందని, అత్యుత్తమ ఛాయాచిత్రాలతో ఎంట్రీలు పంపడం, ఫొటోగ్రాఫర్ల కళాత్మక ప్రతిభకు నిదర్శనమని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు.ఫొటోగ్రఫీ పోటీలకు వచ్చిన ఎంట్రీల్లో విజేతలను నిర్ణయించేందుకు న్యాయ నిర్ణేతల బృందం శనివారం విజయవాడ రాష్ట్ర ప్రభుత్వ అతిథిగృహంలో ఎంట్రీలను పరిశీలించి, అనంతరం విజేతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఫొటోలను పరిశీలించేందుకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్లను మరింత ప్రోత్సహించి వారిలో ప్రతిభను వెలికితీసేందుకు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫొటోగ్రఫీ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో మొదటి విభాగం కింద జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు, స్వచ్ఛాంధ్ర /స్వచ్ఛ ఎన్టీఆర్, యోగాంధ్ర అంశాలకు సంబంధించి ఫొటో ఎంట్రీలు పంపారన్నారు. రెండో విభాగంలో తల్లికి వందనం/విద్య, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం - 2 ఉన్నాయని, మూడో విభాగంలో అత్యుత్తమ న్యూస్ ఫొటో ఎంట్రీలను పంపారన్నారు. ఎంట్రీలకు వచ్చిన ప్రతి చిత్రం ఫొటోగ్రాఫర్ల కళాత్మకతను స్ఫృశిస్తోంద న్నారు. ఈరోజు ఆరుగురు సభ్యులతో కూడిన న్యాయ నిర్ణేతల బృందం ఎంట్రీలను పరిశీలించి ప్రతి విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, ప్రోత్సాహక బహుమతులకు విజేతలను నిర్ణయించేందుకు ఫొటోలను పరిశీలించి ఎంపిక చేయడం జరిగిందన్నారు. విజేత లకు ప్రతి విభాగంలో ప్రథమ (రూ.10 వేలు), ద్వితీయ (రూ. 7,000), తృతీయ (రూ.4 వేలు) బహుమతులతో పాటు రూ. 2 వేలు చొప్పున ఆరుగురికి ప్రోత్సాహక బహుమతులను అందజేస్తామన్నారు. ఈ నెల 19వ తేదీన ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఫొటోగ్రాఫర్లను సత్కరించి బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. న్యాయనిర్ణేతల బృందంలో సభ్యులైన ఐ అండ్ పీఆర్ అధికారి కె.రవి, అంతర్జాతీయ ఫొటో జర్నలిస్టు, హిందూ రిటైర్డ్ ఫొటోగ్రాఫర్ సీహెచ్ విజయ భాస్కర్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ అసోసియేటెడ్ ప్రొఫెసర్ జి.అనిత, ఎఫ్ఆర్పీఎస్ జాతీయ అవార్డు ఫొటో జర్నలిస్టు టి.శ్రీనివాసరెడ్డి, విజయవాడ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.రవికుమార్, ఆంధ్రజ్యోతి మాజీ సీనియర్ ఫొటో జర్నలిస్టు డి.సీతారాంలు అత్యుత్తమ చిత్రాలను ఎంపికతో విజేతలను నిర్ణయించడం అభినందనీయ మని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు.

## నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 9 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో కూటమి నేతలతో కలిసి సీఎం సహాయ నిధి చెక్కులను 58 మంది లబ్ధిదారులకు 36,07,979 రూపాయల చెక్కులను అంద జేశారు. ఈ కార్యక్రమం నందిగామ నియోజకవర్గంలోని ప్రజలకు ఆర్థిక సహాయం అందించడంలో ప్రభుత్వం చూపిస్తున్న నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది. సీఎం సహాయ నిధి పథకం ద్వారా, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వ్యక్తులకు వైద్యం, విద్య ఇతర అత్యవసర అవసరాల కోసం ఆర్థిక సహాయం అందించబడు తుంది. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్యమాట్లాడుతూ, “ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు ఒక వరం వంటిది. ఈ పథకం ద్వారా నందిగామ నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు సహాయం అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే మా లక్ష్యం” అని అన్నారు. ఈ కార్యక్రమము లో లబ్ధిదారులు, కూటమి నేతలు తదితరులుపాల్గొన్నారు.

## నారాయణఖేడ్ రోడ్లు అధ్వానం.. : సీపీఎం కార్యదర్శి రమేష్ ధ్వజం

- మున్సిపాల్ పట్టణంలో రోడ్డు సమస్యలు పరిష్కరించాలి
- కోట్లు కేటాయించిన అభివృద్ధికి నోచని నారాయణఖేడ్ పట్టణం
- లిరోడ్లతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నారాయణఖేడ్ ప్రజానికం




**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 10రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రంలో మున్సిపల్ పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో పలు కాలనీలు సర్వే చేసి సువర్ణ థియేటర్ రోడ్డుపై నిరసన వ్యక్తం చేయడం జరిగింది .ఈ సందర్భంగా సిపిఎం నారాయణఖే డివిజన్ కార్యదర్శి ఎన్ రమేష్ మాట్లాడుతూ మున్సిపల్ పట్టణంలో వివిధ కాలనీలో చిన్నపాటి వర్షానికి రోడ్డుపై వర్షపునీలు మురికి నీళ్లు వెళ్లడానికి దారి లేక రోడ్ల మీదనే నిలవడంతో వాహనాలు వెళ్తున్న క్రమంలో రోడ్డుపై ప్రజలు ఇతర పనుల కోసం పట్టణాల్లో నడుచుకుంటూ తిరుగుతున్న క్రమంలో మురికి నీళ్లు బురద జిత్తడం జరుగుతుంది దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పాలు కాలనీలో గతంలో మోరీలు చిన్నగా కట్టడంతో కాలనీలు పెరిగిపోవడంతో వర్షం పడ్డ క్రమంలో నీళ్లు మోరి పైనుండి పారుతూ ఇండ్లలోకి మురికి నీళ్లు వెళ్లడంతో ఇబ్బందులు పడుతున్నారు 20 కోట్లు సాంక్షన్ అయిన మోరీలు రోడ్లు ఎందుకు వేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు అలాగే రాజీవ్ చౌకు మెయిన్ రోడ్డు కూడా మరమ్మతులు చేయించకుండా కంకర వేస్తున్నారు తప్ప పర్మినెంట్ సొల్యూషన్ పనులు చేయడం లేదు అలాగే సేవాలాల్ చౌక్ నుండి గాంధీ విగ్రహం వరకు బైపాస్ రోడ్డుకు నిధులు మంజూరైనై అని చెప్పి పనులు ప్రారంభించి కంకర వరకే పరిమితమైన రోడ్డు బైపాస్ అభివృద్ధి చెందుతుంది కానీ రోడ్డు సమస్య ఇప్పటివరకు పరిష్కారం చేయడంలో పాలకులు ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు ఇప్పటికైనా రోడ్లు మోరీలు బాగు చేయాలని లేనియెడల ప్రజల్ని ఐక్యం చేసి పోరాటాలు చేస్తామని అన్నారు.సిపిఎం నాయకులు కోటారి నర్సింలు గణపతి మైపాల్ విజయ్ రఘు ఉన్నారు.

# నిరుపేద దళిత కుటుంబాన్ని ఆదుకోవాలి

### బాధితులు పద్మమ్మ బెటప్ప





**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 9** కుప్పం మండలం ఊర్ల ఓబనపల్లి గ్రామంలో ఉండు లేట్ బేటప్ప పద్మమ్మ కుమారుడు మోహన్ బాబు 18 సంవత్సరాలు కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో డిప్లొమా చదువుతున్నాడు గురువారం ఉదయం ఐదు గంటల 30 నిమిషాలకు ఉర్ల ఓ బనపల్లి నుండి తన తల్లిని కూలి పనికి తీసుకుని వదిలేసి సొంత కుప్పం నుండి గ్రామానికి తిరుగు ప్రయాణం లో ద్విచక్ర వాహనంలో వస్తూ ఉండగా కుప్పం అర్బన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా అదే మార్గమున ఆర్టీసీ బస్సు %Ap 29 Z% 2437 నెంబర్ గల బస్సు వేగంగా వెనకాల నుండి బండినిదూసుకు వెళ్లి ఢీ కొట్టడంతో అక్కడే కుప్పకూలిన మోహన్ నీ బాధితుని కుప్పం ఏరియా హాస్పిటల్ కి తరలించగా అక్కడ సరైన వైద్యం అందకా మెరుగైన వైద్యం కోసం %pes% హాస్పిటల్ కి తరలించగా అక్కడ అతని పరిస్థితి తీవ్ర ప్రమాదానికి గురి కావడంతో రమాదేవి హాస్పిటల్ తిరుపతిలో ప్రస్తుతానికి చికిత్స పొందుతున్నారు సుమారు చికిత్సకు 3 నుండి 6 లక్షలు దాక ఖర్చు కాగా ఇంకా మెరుగైన వైద్యం కోసం 15 లక్షల దాకా ఖర్చు అవుతుంది అనీ బాధిత కుటుంబాలు వాపోతున్నారు.

ఇది ఇలా ఉండగా గురువారం ఐదు గంటల 30 నిమిషాలకు ప్రమాదానికి గురైన కుటుంబీకులు కుప్పం అర్బన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి కేసు నమోదు చేయాలని కోరగా పోలీసులు కేసు నమోదు చేయక బాధిత కుటుంబాలను బెదిరింపులకు గురి చేస్తున్నారు అనీ తమ బాధ ను వ్యక్త పరిచారు కుటుంబ సభ్యులు తెలియజేశారు

## రైతు బీమా దరఖాస్తు అవకాశం ఈనెల 13తేదీ వరకు: ఏడీఏ నూతన్ కుమార్



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 10రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గంరైతు బీమా పథకానికి సంబంధించి జూన్ 5లోగా భూభారతి పోర్టల్లో డిజిటల్ సైన్ చేసిన నూతన పట్టాదారులకు అవకాశం కల్పించినట్లు నారాయణఖేడ్ ఏడీఏ నూతన్ కుమార్ శనివారం తెలిపారు. ఈనెల 13లోగా 18 నుంచి 59 ఏళ్ల వయసున్న లబ్ధిదారులు రైతు బీమా నమోదుకు రైతు ఆధార్ కార్డు, భూమి పట్టా పాసుబుక్, నామిని ఆధార్ కార్డుతో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు అందివ్వాలని తెలిపారు.

## ,లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ వారిచే పి ఇ ఎస్ హాస్పిటల్ వారి సహకారంతో పి ఇ ఎస్ అర్బన్ హాస్పిటల్ నందు ఉచిత కంటి , డయాబెటిక్ శిబిరం





**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 9** శిభిరానికి 100 మందికి పైగా హాజరు అయ్యారు. వారిలో 16 మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సకు సిఫార్సు చేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అడ్వైజర్ మహేష్ మాట్లాడుతూ వృద్ధాప్యం, పౌష్టిక ఆహారలోపం , అధిక సమయం మొబైల్ వాడటం వల్ల కంటి చూపు లోపించిన వారికి అదేవిధంగా డయాబెటిక్తో బాధపడుతున్న వారికి వైద్యం చేయించాలనే సదుద్దేశంతో ప్రతి నెల రెండవ శనివారం పి ఇ ఎస్ అర్బన్ సెంటర్ లో క్యాంపు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అందులో భాగంగా ఈ రోజు కూడా పి ఇ ఎస్ వారి సహకారంతో శిబిరాన్ని ఏర్పాటుచేసి వైద్య పరీక్షలు చేసి తగు సూచనలు మరియు మందులు అందించారు. ఈ రోజు వైద్య శిబిరానికి వచ్చిన వారికీ లయన్స్ క్లబ్ డైరెక్టర్ %ఢ% అక్షయ స్కూల్ కరెస్పాండంట్ డా. శరవణన్ , వారి కుటుంబ సభ్యులు భోజనాలు అందించారు. కుప్పం ప్రాంత ప్రజల మంచిని కోరుతూ ప్రతి నెల రెండవ శనివారం వైద్య సేవలు అందించాలానే ఉద్దేశంతో ఇలాంటి ఉచిత శిబిరాలు నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని కుప్పం ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోని ఆరోగ్య కుప్పంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా. సుదర్శన్ , కార్యదర్శి శివ , వైస్ ప్రెసిడెంట్ సెల్వం , సభ్యులు జయరాం నాయుడు , వెంకటస్వామి, డా. కృష్ణమూర్తి , డా. వరదరాజులు , ఏకాంబరం , సతీష్ మరియు వైద్య సిబంది పాల్గొన్నారు .

## నందిగామ పట్టణం 2,5 వార్డుల లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 9 (రిపబ్లిక్ న్యూస్)** వైఎస్ఆర్ సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, %మీాజ% మొండితోక అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు బాబు షూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా నందిగామ పట్టణం 2,5 వార్డు లలో పట్టణ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ మస్తాన్ ఆధ్వర్యం లో రీకాలింగ్ చంద్రబాబు మేని ఫెస్టోని గుర్తుకు తెస్తూ కార్యక్మం నిర్వహించడం జరిగింది. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలతో సహా వందకు పైగా హామీలను ప్రకటించారని, అయితే అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఒక్క పథకం కూడా సరిగ్గా అమలు కాలేదని ప్రజలకు వెన్నుపోటు పొడిచిన బాబును మనమందరంప్రశ్నించి ప్రజలకి తెలియజేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో నందిగామ పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ జాఫర్, కమాల్, నల్లమల్లి మురళీ, మువ్వల శ్రీను, ఖాలీక్, యాకుబ్ అలీ, మున్నా, షేక్ సుభాని యరగొర్ల రామారావు, ఓర్సు ఏడుకొండలు,ఉప్పుతోల్లా వెంకటేశ్వరావు, అనుమోల సారధి, రాచురి సీతారామ్, గాడిపర్తి రామకృష్ణ, మాబుసుభాని, రామినేని నరసింహారావు, ఆవుల విజయ్, పీట్ల ఖాజా, పొల్ల రాజా, యర్రాబర్ల రవి, కలీం, మాడుగుల నాగమ్మ, జ్యోతి, పలువురు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## శ్రీ వీరమంగమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు..

### వల్లాల,వీరమంగమ్మ వంశీయుల కుటుంబీకులచే అన్నదానం నిర్వహణ



**రామసముద్రం( రిపబ్లిక్ న్యూస్ ) ఆగస్టు 09** దిన్నిపల్లి సమీపంలోని గెవి తిమ్మరాయ దేవాలయం దగ్గరలో ఆలయం వద్ద ప్రధాన అర్చకులు అమ్మవారి దర్శనం కల్పించి భక్తులను దీవించారు.ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత,డాక్టర్ శోభారాజు,వల్లాల వాలీరాజు వంశీయులు శ్రీ వీరమంగమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరమంగమ్మ వంశీయులు అనంతపురం జిల్లా రామగిరి సీఐ వి. శ్రీధర్,పాత్రికేయులు వేణుగోపాల్ రాజు,విశ్వనాథరాజు ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. శ్రావణమాసం 3వ శనివారం,4వ శనివారం అమ్మవారి ఆలయానికి ఇరువురు వంశీయులు,ఆడబిడ్డలు ఉదయం వచ్చి తలిగన్నం (పొంగల్ )నైవేద్యం సమర్పించారు.అమ్మవారికి నూతన వస్త్రాలు,వడిబాలు కట్టి ప్రసాదాలతో అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు వీరమంగమ్మ పేరున భక్తులకు ఇరువురు కుటుంబ సభ్యులచే అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వల్లాల జ్యోతి,వల్లాల లావణ్య,సుధారాణి,ఆవని విజయ్ కుమార్ రాజు,లక్ష్మీ భార్గవి,కృష్ణ,మంజునాథ్,రాజేశ్వరి,గోవిందు,లలిత,హర్షిత,వల్లాల దర్శన్,వల్లాల ప్రత్యూష్ రాజు,వల్లాల యస్వంత్ రాజు,శ్రేష్ఠ,రెడ్డి శేఖర్ రాజు,రమ్య,దొడ్డిపల్లి ఆనంద,గెవన్న,చెంబకూరు చంద్ర,గట్టు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

## ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.ఏ రఫీ

**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 09 (రిపబ్లిక్ న్యూస్)** మంచి సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, వారి ద్వారా బోధనలు ఆచరిస్తే సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగ వచ్చని ఎంఐఎం పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు ఎం.ఏ రఫీ అన్నారు. కోరుట్ల పట్టణంలోని కింగ్స్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ ఐటా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రిటైర్డ్ ఉపాధ్యాయుల సన్మాన సభ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ రఫీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ మంచి సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని, తమ బోధనలతో ఏమి తెలియని వారిని విద్యావంతులుగా చేసి, వారు ఉన్నత స్థాయికి ఎదిగేలా సమాజంలో వారి చేత మంచి చేసే శక్తిని ప్రసాదించే వారు ఉపాధ్యాయులని ఆయన అన్నారు. విద్యార్థులకు బోధించడానికి ఉపాధ్యాయులు రాత్రి పగలు తేడా లేకుండా కష్టపడతారని, అందుకే విద్యార్థులకు తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులు ముఖ్యమని ఆయన అన్నారు. ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు ఇచ్చేది ఏమీ తెలియని తమ పిల్లలను కానీ అదే ఉపాధ్యాయులు తిరిగి తల్లిదండ్రులకు ఇచ్చేది ఒక డాక్టర్, ఒక ఇంజనీర్, ఒక






సైంటిస్ట్, ఒక కలెక్టర్, మొదలగు ఉన్నత స్థాయి హోదాలో ఉండే ఆఫీసర్లను తిరిగి ఇవ్వడం జరుగుతుంది కాబట్టి సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న హోదా కేవలం ఉపాధ్యాయులదే అని ఆయన గర్వంగా అన్నారు. తాజాగా తమ హోదా నుండి విశ్రాంతి పొందిన ఉపాధ్యాయులు అబ్దుల్ రహీం, గణిత శాస్త్రం, గజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు ఖాజీ పుర ఉన్నత పాఠశాల జగిత్యాల, మహమ్మద్ రఫీ ఇజాజ్ సామాజిక శాస్త్రం స్కూల్ అసిస్టెంట్ ల గురించి మాట్లాడుతూ వీరి తరఫున బోధించబడిన ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి వారు ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నారని, వీరి ద్వారా చాలా చక్కగా బోధనలు విద్యార్థులకు బోధించబడినయని తెలియజేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిని శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మైనార్టీ సెల్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వసీం, అమానత్ బ్యాంక్ సొసైటీ చైర్మన్ మహమ్మద్ నజీబ్, మాజీ కౌన్సిలర్లు అహ్మద్ అబ్దుల్ ఖయ్యూం, ముజఫర్ అహ్మద్ సజ్జు, ఐట అధ్యక్షులు మహమ్మద్ ఆసిఫ్ ఖాన్, కార్యదర్శి మహమ్మద్ ఫసియుద్దిన్ షకీల్, ఎమ్మె అజీమ్, ఎండి యూసుఫ్ అలీ ఉపాధ్యక్షులు ఐట, జాయింట్ సెక్రటరీ కె.సురేష్, నిజాం ఉద్దీన్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రులకు, ఎమ్మెల్యే లకు రాఖీకట్టిన మహిళ నాయకులు





**తాండూరు ఆగస్టు 9 (రిపబ్లిక్ న్యూస్)** రాఖీ పౌర్ణమి సందర్భంగా తాండూరు మహిళ నాయకులు మంత్రులకు ఎమ్మెల్యేలకు రాఖీ కట్టారు. శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి మహిళ మోర్చ రాష్ట్ర కార్యదర్శి మాజీ కౌన్సిలర్ సాహూ శ్రీలత రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అలాగే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు మరోవైపుతెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి కి ఆయన సోదరి నర్మదా రెడ్డి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అలాగే తాండూరుకు వచ్చిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి పెద్దేముల్ మాజీ వైస్ ఎంపీపీ మధులత శ్రీనివాస్ చారి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గాజుల మాధవి, పలువురు మహిళ నాయకులు రాఖీలు కట్టారు. రాఖీలు కట్టేందుకు రావడంతో ఆనందాలు వెల్లివిరిశాయి.





# భూపతిపూర్ లో బిజెపి కార్యకర్తకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు

**రాయికల్ రురల్ ఆగస్ట్ 09 (రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన నిరుపేద యువకుడైన బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీ జగన్ కు ఇల్లు మంజూరవడం చాలా సంతోషపడ్డాడు రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో బొడ్డుపెల్లి జగన్ బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షునికి ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు పోసుకోవడం జరిగింది.బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు జగన్ మాట్లాడుతు. ఇందిరమ్మ ఇల్లు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని, సీఎం రేవంత్ రెడ్డికి మరియు మాజీ మంత్రి జీవన్ రెడ్డి సార్ గారికి చాలా రుణపడి ఉంటామని వారి కుటుంబ సభ్యులు అన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు రాజేందర్ మరియు ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ మండల కాంగ్రెస్ నాయకులు జక్కుల వారు మాట్లాడుతూ . కట్టర్ బీజేపీ వాళ్ళకు సైతం వారి ఇంటి ఆర్థిక పరిస్థితులు అర్థం చేసుకొని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని అని ఇప్పటికైనా బిజెపి పార్టీ వాళ్ళు మా రాహుల్ గాంధీ గారిని మరియు కాంగ్రెస్ పార్టీని సోషల్ మీడియా లో ఫేక్ వార్తలు సృష్టించడం మానివేయాలని అని కాంగ్రెస్ పార్టీ అంటేనే బలహీన వర్గలను ఒక స్థాయిలో నిలబెట్టడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. అన్ని పార్టీలకు అనుగుణంగా ఉంటుంది అని కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల పార్టీ అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రాజేందర్ రాయికల్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జక్కుల సాగర్ మరియు హరీష్ రాజేందర్ రాజు జీవన్..లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అర్చకులు వెంకటకృష్ణ మరియు మాజీ ఎంపీటీసీ మహేశ్వర్ రావు మరియు గ్రామ బీజేపీ నాయకులు. మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు....

# ఆదివాసి హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకోం

- అడవిపై ఆధారపడి బ్రతికే ఆదివాసీలకు జీవన హక్కులు కల్పించాలి
- తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 09. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :** అడవిపై ఆధారపడి జీవించే ఆదివాసీల హక్కులను కాలరాసే కుట్ర చేస్తే ఊరుకోబోమని తెలంగాణా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం హెచ్చరించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోటపల్లి మండలం ఆల్గామ గ్రామంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సంఘం సీనియర్ నాయకులు మడే వెంకటస్వామి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసి చట్టాలను కాలరాస్తూ అడవిపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసులను తల్లి నుండి బిడ్డను వేరు చేసినట్టుగా ఆదివాసులను అడవి నుండి దూరం చేస్తున్నారని, తరతరాలుగా పట్టుపురుగులను పెంచుతూ వాటిపై వచ్చే కొద్దిపాటి ఆదాయంతో జీవనాన్ని సాగిస్తున్న అలాంటి వారిని అటవీ శాఖ అధికారులు కర్కశంగా వ్యవహరిస్తూ వారు వేసిన పట్టుపురుగులను చంపి వేయడం, మరియు ఆదివాసులను భయభ్రాంతులకు గురిచేసి ఫారెస్ట్



ఆఫీసులలో బంధించడం చేస్తున్నారని, ఆదివాసులకు అటవీ హక్కు పత్రాలు ఉన్నప్పటికీ ఆ యొక్క వ్యవసాయ భూముల పైన అటవీ శాఖ అధికారులు పెత్తనం చెలాయిస్తూ ఆంక్షలు విధించి వ్యవసాయాన్ని ఆటంకపరుస్తున్నారని ఆయన అసహనం వ్యక్తం చేసారు. పోడు వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసి రైతులకు క్రాఫ్ లోన్ ఇవ్వకపోవడం మూలంగా ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి అప్పులు తెచ్చి వ్యవసాయాలు చేసి అప్పులు కట్టలేక పేదరికంలోకి కూరుకుపోతున్నారని, పోడు వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసి రైతులు క్రాఫ్ లోన్ ఇవ్వాలని ప్రభుత్వానికి మరియు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఏమాత్రం కూడా పట్టించుకోవడం లేదు అంటే ఈ ప్రభుత్వాలకు ఆదివాసీ ప్రజలంటే ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చని, పైకి మాత్రం మేము ఆదివాసుల కోసమే పని చేస్తున్నాము అంటారు కానీ ఆదివాసి చట్టాలను ఏమాత్రం కూడా రాజకీయ నాయకులు, అధికారులు గౌరవించరు వాటిని కాపాడరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వాలు మేలుకొని ఆదివాసులపైనే జరిగే అన్యాయాలను, దురాక్రమాలను అటవీ అధికారుల వేధింపులను అరికట్టి పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు క్రాఫ్ లోన్ ఇవ్వాలని పున్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మడే వెంకటస్వామి, చాకటి శేఖర్, కుమురం సమ్మయ్య, ఏనుక రమేష్, మాజీ సర్పంచ్ కుమ్మరి సంతోష్, తలండి ముత్తయ్య, తలండి రాజేష్, అంబేద్కర్ సంఘం నాయకులు దాగామ వలి హైదర్, తలండి సంపత్, మడే గణేష్, శంకర్, రామ్ చందర్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో అన్నదాతలు ఆగమాగం

- రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతులకు ఇబ్బందులు
- పంట పొలాలు నష్టపోతున్నాయని ఆవేదన
- ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నరైతులు





**పెద్దేముల్ జూలై 07(రిపబ్లిక్ న్యూస్):** అకాల వర్షాలతో అన్నదాతలు ఆగమాగం అవుతున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంట పొలాలు దెబ్బతిన్నాయి. మండల పరిధిలోని జనగాం, మారేపల్లి, మంబాపూర్, కందనెల్లి గోపాల్పూర్ తదితర గ్రామాల్లో పత్తి, పెసర, కంది పంటలతో పాటుగా వివిధ రకాల పంటలను సాగు చేశారు. కాగా, శనివారం కురిసిన వర్షానికి జనగాంలో బ్యాగరి అంతప్పకు చెందిన పత్తి పంట నీట మునిగింది. ఇదిలా ఉంటే, మారేపల్లిలో మల్చింగ్ విధానంలో కూరగాయలను సాగు చేస్తున్న రైతు పంట పొలంలోకి వరద నీరు భారీగా చేరింది. దీంతో ఆయా గ్రామాల్లో తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

## - కోటపల్లి ఎస్సై రాజేందర్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 09. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :** అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కోటపల్లి ఎస్సై రాజేందర్ హెచ్చరించారు. శనివారం రోజున కోటపల్లి మండలం అర్జునగుట్ట సమీపంలోని ప్రాణహిత నది నుండి అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సిబ్బందితో కలిసి ఆయన పట్టుకుని, డ్రైవర్లు అట్టెల వెంకటేష్, గగ్గురి జగన్, ట్రాక్టర్ ఓనర్లు గోనె సత్యనారాయణ, మాణిశెట్టి ప్రశాంత్ లపై కేసు నమోదు చేసి రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడేవారెంత వారైనా ఉపేక్షించబోమని, అలాంటి చర్యలకు పాల్పడాలనే ఉద్దేశ్యం ఉన్నా కూడా మానుకోవాలని ఎస్సై రాజేందర్ సూచించారు.

# రాయికల్ మండలంలోని సింగర్ రావు పేటలో ఎమ్మెల్యేసంజయ్ కుమార్ శంకుస్థాపనలు





**రాయికల్ రురల్ అగస్ట్ 09 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం సింగారావు పెట్ గ్రామం లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 10లక్షలతో ,కిష్టం పెట్ గ్రామంలో 10లక్షలతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ గారు.సింగారావు పెట్ లో మారంపల్లి మహేష్ కు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి, కిష్టం పెట్ గ్రామంలో గ్రామ సఫాయి మహంకాళిరాజం గంగరాజు కు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ గారు.రక్షా బంధన్ పండుగ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారికి రాఖీ కట్టిన మహిళలు కిష్టం పెట్ గ్రామంలో శ్రీ శివ భక్త మార్కండేయ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి శ్రీ జ్ఞాన సరస్వతి మాత దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు జగిత్యాల ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో రవీందర్ రావు, రామచందర్ రావు,జానా గోపి స్వరూప, జాన, సారిక గంగాధర్,గాజర్ల రవి గౌడ్, యం ఏ ముకీద్,భీమయ్య,తిరుపతి గౌడ్ ,సిరిపురంసత్తయ్య ,శంకర్, శేఖర్ రెడ్డి ,బొంతల ఆదిరెడ్డి,సత్తవ్వ, షేకర్,హరికృష్ణ ,చిలుక శ్రీనివాస్, చంద్, నర్సయ్య, సాయి రెడ్డి, దేవయ్య,రామ్ రెడ్డి,జీవన్ రెడ్డి,రాజమౌళి,రాజు,జగన్,వేణు,%రాజు% ప్రసాద్,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో రక్షాబంధన్

## ధ్యానంతో ప్రతి విజయాన్ని సాధించవచ్చు. -బ్రహ్మకుమారి జగదేవి







**తాండూరు ఆగస్టు 9 (రిపబ్లిక్ న్యూస్)** తాండూరు పట్టణం శివాజీ చౌక్ దగ్గర ఉన్న బ్రహ్మకుమారి సంస్థ కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బ్రహ్మకుమారి నిర్వాహకురాలు జగదేవి అధ్యక్షతన ఈ రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూరు పుర ప్రముఖులు, మాజీ మున్సిపల్ చైర్మన్ లక్ష్మారెడ్డి హాజరయ్యారు. బ్రహ్మకుమారి వారు వచ్చిన రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారిస్ జగదేవి మాట్లాడుతూ ..పండుగల ను సుఖ సంతోషాలతో ఆనందంగా జరుపుకోవాలని అన్నారు . అలాగే ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని ధ్యానంతో ప్రతి విజయాన్ని సాధించవచ్చు అని తెలియజేశారు. శాంతియుత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## పశు సంవర్ధక సబ్ సెంటర్కు నిధులు మంజూరు చేస్తా మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**రాయికల్ రురల్ ఆగస్ట్ 09 (రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ మండలంమూటపెల్లి గ్రామంలో ఉన్నటువంటి పశుసంవర్ధక (వెటర్నరీ) సబ్ సెంటర్ బిల్డింగ్ పూర్తిగా శిథిలావస్థలో ఉంది ఇట్టి విషయమై రైతులు మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి గారిని సంప్రదించగా సంబంధిత శాఖ వారితో మాట్లాడి ఈ దసరా లోపు అట్టి నిర్మాణానికి కావాల్సిన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది ఈ సబ్ సెంటర్ పరిధిలో మూటపెల్లి కొత్తపేట వడ్డెర కాలనీ చింతలూరు బోర్నపల్లి జగన్నాథ్ పూర్ మరియు వస్తాపూర్ గ్రామంలోని వెటర్నరీ రైతు లకు సేవలు అందించడం జరుగుతుంది





# కొమరం భీమ్ ఆదివాసి భవన్‌లో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

## పాల్గొన్న మంత్రులు సీతక్క, అడ్లూరి

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (హైదరాబాద్)ఆగస్టు 9**

ప్రపంచ ఆదివాసి దినోత్సవం శుక్రవారం కొమరం భీమ్ ఆదివాసి భవన్‌లో వైభవంగా జరిగింది. ఆదివాసి, గిరిజన, లాంబాడ, కోయ, గోండు, చెంచు, కొలం వంటి తెగలకు చెందిన కళాకారులు బోనం, విల్లుపోటు, డప్పు, సంప్రదాయ నృత్యాలు, వివిధ కళారూపాలతో కార్యక్రమాన్ని హోరెత్తించారు కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గిరిజనులతో కలిసి నృత్యాలు చేస్తూ ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. డప్పు చప్పుళ్లతో, నృత్యాలతో హాజరైన జనసమూహం ఉత్సాహభరితంగా పాల్గొంది మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, “ఆదివాసి దినోత్సవం కేవలం ఉత్సవం మాత్రమే కాదు, గిరిజనుల హక్కులను కాపాడే పండుగ. రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా రూ.17,168 కోట్లు %యూణఖీ% కింద, రూ.6,860 కోట్లు గిరిజన సంక్షేమ శాఖకు కేటాయించాం. భూహక్కుల కోసం పట్టాలు, సోలార్ పంపులు, రోడ్లు, విద్య, ఆరోగ్య రంగాల్లో విప్లవాత్మక కార్యక్రమాలు అమలు చేస్తున్నాంఅని ఆయన తెలిపారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ, “మన పూర్వీకుల ఆహారం శాస్త్రీయమైనది, ఆరోగ్యానికి మేలు చేస్తుంది.



గిరిజనులపై గర్వంగా ఉండాలి. భాష, సంప్రదాయాలు, గ్రామాల గుర్తింపును కాపాడాలి. చదువుతో పాటు సంస్కారం కూడా అంతే ముఖ్యమైంది” అని ఆమె పేర్కొన్నారు డిప్యూటీ స్పీకర్ రాంచంద్ర నాయక్ మాట్లాడుతూ, “గత 10 ఏళ్లలో ఎస్టీ నిధులు దారి మళ్లించబడ్డాయి. తాండాల అభివృద్ధి, పోడు పట్టాలు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమయ్యాయి” అని అన్నారు ఈ వేడుకలో అశ్వరావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ తన ఆటపాటలతో ప్రేక్షకులను అలరించారు. ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, వికలాంగుల చైర్మన్ ముత్తినేని వీరయ్య, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా.వి.ఎస్. అలగు వర్షిని, ఇతర అధికారులు, గిరిజన ప్రతినిధులు, కళాకారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.





# పోలీస్ సిబ్బంది సంక్షేమం కొరకు పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ




**నంద్యాల క్రైం, ఆగస్టు 9, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలోని పోలీసు సిబ్బంది సంక్షేమం కొరకు నంద్యాల పట్టణ కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయం వద్ద గల ప్రత్యేక భవనంలో పోలీసు వెల్ఫేర్ హాస్పిటల్ ను నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా శనివారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వెల్ఫేర్ హాస్పిటల్ పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ వారికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తుంది. ఈ ఆసుపత్రి సాధారణంగా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణతో పాటు బిపి ,షుగర్, రక్తంలో హిమోగ్లోబిన్ శాతం, ప్రత్యేక వైద్య సేవలను కూడా అందిస్తాయి. ఈ హాస్పిటల్ ద్వారా పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు వైద్య సేవలను సులభంగా పొందగలుగుతారు, తద్వారా వారి ఆరోగ్య సంరక్షణకు భరోసా లభిస్తుందని జిల్లా ఎస్పీ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మంద. జావళి ఆల్ఫోన్స్, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సాయి శ్వేత ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# గెవి తిమ్మరాయ స్వామివారిని దర్శించుకోవడానికి భారీగా తరలివచ్చిన భక్తులు







**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్) ఆగస్టు 09**రామసముద్రం మండలం దిన్నిపల్లి సమీపంలో వెలసిన గెవి తిమ్మరాయ స్వామి ఆలయం లో ప్రధాన అర్చకులు కులశేఖర్ బట్టర్, అనిల్ స్వామి పౌర్ణమి చంద్రుడు కూడిన మాసం మూడో శనివారం సందర్భంగా అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు,పూలు పండ్లుతో,అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు ఉదయం నుండి సాయంత్రం వరకు వేలాది మంది తరలివచ్చి దేవుని దర్శనం చేసుకుని మొక్కుబడులు చెల్లించారు. శ్రావణమాసం మూడు శనివారం సెలవు దినం కావడంతో చుట్టుపక్కల ప్రాంతాల నుండే కాకుండా తమిళనాడు,కర్ణాటక నుండి భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు.వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంకాల సమయాన వర్షం పడుతున్న భక్తుల రద్దీ తగ్గలేదు వర్షంలోనే ఆపద మొక్కుల వాడా అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయక గోవిందా గోవిందా అంటూ నామస్మరణతో స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ రఘుపతి రెడ్డి,టిడిపి మాజీ అధ్యక్షుడు కృష్ణంరాజు,ఆలయ కమిటీ సభ్యులు ఆలయానికి వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా క్యూపద్ధతిని గెవన్న ఆలయ చైర్మన్ రఘుపతి ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామపెద్దలు ప్రజలు సహకారంతో ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాట్లు చేశారు. స్వామిని దర్శించుకున్న భక్తులకు వైసీపీ స్టేట్ బిసి జనరల్ సెక్రటరీ కనగాని గెవన్న సర్పంచ్ రుక్మిణమ్మ అన్న దానం నిర్వహించారు.ఆటో యూనియన్ వారు రామసముద్రం నుండి గెవి తిమ్మరాయ మోరు వద్దకు ఉచితంగా భక్తులకు ప్రయాణ సౌకర్యం కల్పించారు.భక్తులు నమ్మకంతో అక్కడికి వచ్చి ప్రత్యేక పూజలు చేసి తలనీలాలు సమర్పించడం జరిగింది.ఎస్సై రమేష్ బాబు గారి ఆదేశాలు మేరకు పోలీసు సిబ్బంది నడిచి వచ్చే భక్తులకు వాహనాల ద్వారా ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా వేరు వేరుగా వాహనాలు నిలుపుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం.

### అధికారులు, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరవ్వాలి: ఉప ఎంపీపీ నసీరుద్దీన్.

### మండల అభివృద్ధికి అధికారులందరూ సహకరించాలి.

**వెలుగోడు, ఆగస్టు 9 (రిపబ్లిక్ న్యూస్):**




వెలుగోడు పట్టణ ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఉప ఎంపీపీ నసీరుద్దీన్ (చికెన్ బాబు) ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది.సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో మండల అభివృద్ధి,ప్రజా సంక్షేమానికి చేపడుతున్న సేవలను వివరించారు.ఈ సందర్భంగా ఉప ఎంపీపీ నసీరుద్దీన్, జిల్లా పరిషత్ కో–ఆప్షన్ సభ్యులు ఎం.ఇలియాస్ ఖాన్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్య, వైద్యం,విద్యుత్ శాఖలలో సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రతి సమావేశానికి తప్పనిసరిగా హాజరై ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. హాజరుకాని వారిని తప్పుబడుతూ, ప్రజల కోసం పనిచేసే ప్రతి ఒక్కరూ సమన్వయంతో ముందుకు రావాలని సూచించారు.సమావేశంలో కొన్ని గ్రామాల్లో తాగునీటి సమస్యలు,రహదారి మరమ్మత్తులు,విద్యుత్ సరఫరా లోపాలు వంటి అంశాలు చర్చకు వచ్చాయి.వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసులు, మండల అధికారులు,ప్రజా ప్రతినిధులు,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నలుగురు నిందితులు అరెస్ట్

### 1,27,500/- రూపాయలు సుమారు 3 తులాల బంగారం స్వాధీనం

### ఆళ్లగడ్డ టౌన్ ఇన్స్పెక్టర్ యుగంధర్

**నంద్యాల క్రైం, ఆగస్టు 9, (రిపబ్లిక్ న్యూస్):**



ఆళ్లగడ్డ పట్టణంలో చోటుచేసుకున్న ఓ దొంగతనం కేసును ఆళ్ళగడ్డ పట్టణ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి దొంగిలించబడిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఆగస్ట్ 2, 2025న సాయంత్రం ఆళ్లగడ్డ పట్టణం, హుస్సేన్ రెడ్డి వీధిలోని బొడ్డుగాళ్ళ సంజీవరాయుడు ఇంట్లో చోరీ జరిగింది. ఈ కేసులో నంద్యాల ఎస్పి అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు, ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ పర్యవేక్షణ లో ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్, ఎస్సై తమ సిబ్బందితో విచారణ చేపట్టారు. శనివారం అహోబిలం బైపాస్ రోడ్డులోని పి.వి.ఎస్.ఆర్ గోడౌన్ల వద్ద ఉన్న నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులలో ఒకరైన గుండ్లకుంట్ల వరలక్ష్మి కి బాధితుడైన సంజీవరాయుడు స్వయాన బాబాయి. ఆమె ఇచ్చిన సమాచారం ఆధారంగానే మిగతా నిందితులు దొంగతనానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

# ఆదివాసీలు ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి

- గిరిజన విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలి
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా







**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 09(రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ఆదివాసీలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.

శనివారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు...

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి తీర్మానం ప్రకారం ప్రతి సంవత్సరం ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.ఈ రోజున గిరిజనులు అందరూ వారి సంస్కృతిని, వారికి ఉన్న హక్కులపై అవగాహన కల్పించుకోవడంతో పాటు, వారి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.. గిరిజన సంక్షేమ శాఖ కు రెండున్నర సంవత్సరాల పాటు డైరెక్టర్ గా పని చేయడం జరిగిందని, పంచాయతీ రాజ్ కమిషనర్ గా కూడ ఒకటిన్నర సంవత్సరం పాటు పని చేయడం జరిగిందన్నారు.. తాను పంచాయతీ రాజ్ శాఖకు డైరెక్టర్ గా ఉన్న సమయంలో తాండాలను పంచాయతీలుగా చేయాలనే అభ్యర్థనలు మొదటిగా అనంతపురం, కర్నూలు జిల్లాల నుండి వచ్చాయన్నారు.. సంబంధిత అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు దృష్టికి తీసుకొని వెళ్లి సీఎం గారి ఆదేశాల ప్రకారం ఒకటే రోజు 508 తాండాలను పంచాయతీ లుగా చేయడం జరిగిందన్నారు.. దీని ద్వారా తాండాలలో స్వయం పాలన చేసుకోవడం జరుగుతోందన్నారు.. 2018- 19 సంవత్సరంలో 500, 250, 100 కంటే జనాభా తక్కువ ఉన్న తాండా లలో దశల వారీగా దాదాపుగా ప్రతి గ్రామానికి సిసి రోడ్లు వేయించడం జరిగిందన్నారు.. ఆ సంవత్సరంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి ఒకే రోజు 11 అవార్డ్ లను తీసుకోవడం జరిగిందన్నారు.. అప్పటి లాగే ఈ సంవత్సరం కూడా కర్నూలు జిల్లాలో రూ.120 కోట్లతో సిసి రోడ్లు వేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్నామన్నారు.. ఇందులో ముఖ్యంగా స్వాతంత్ర్యం వచ్చిన అప్పటి నుండి రోడ్లు లేని గ్రామాలను వెరిఫై చేయించడం జరిగిందని, దాదాపుగా 29 గ్రామాలు వచ్చాయని, ఇందులో 14 గ్రామాలకు రోడ్లు వేయించడం జరిగిందన్నారు...మిగిలిన 15 రోడ్లు శాంక్షన్ చేసేందుకు గాను ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు.. 10 వ తరగతిలో జిల్లా అంతట 86 శాతం ఉత్తీర్ణత సాధిస్తే గిరిజన సంక్షేమ శాఖ కి సంబంధించిన పాఠశాలల్లో 94 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు.. గిరిజన విద్యార్థులందరూ బాగా చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు...చదువు మాత్రమే జీవితంలో మనం ఏ స్థానంలో ఉండాలి అనేది నిర్ణయిస్తుందని కలెక్టర్ తెలిపారు.. సాంఘిక సంక్షేమ వసతి గృహాలను రూ. 8 కోట్ల రూపాయలతో మరమ్మతులు చేయించడం జరిగిందన్నారు.. అదే విధంగా వంట సామాగ్రి, ఇతర వస్తువులను కూడా కొత్తవి తెప్పించడం జరిగిందన్నారు...అట్రాసిటీ యాక్ట్ కింద ఏ జిల్లాకి లేని విధంగా మన జిల్లాకు 4 కోట్ల రూపాయల పరిహారం మంజూరు చేయించడంతో పాటు బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు కూడా ఇచ్చామన్నారు... ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతరం గిరిజన సంక్షేమ నాయకులు తీసుకొని వచ్చిన సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.. పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్ మాట్లాడుతూ... 500 ఎస్టి జనాభా గల తండాలను గ్రామ పంచాయతీలుగా డిక్లేర్ చేయడం జరిగిందని, దానితో పంచాయతీ నిధులు, స్వయం పరిపాలన అందుబాటులోకి వచ్చిందని తెలియజేశారు. ఫ్లోరైడ్ సమస్యలు ఉన్న గ్రామాలలో ఆర్ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసి సమస్యను తీరుస్తామని తెలియజేశారన్నారు. విద్యార్థులు ప్రస్తుతం మంచి స్థానంలో ఉన్న ఉద్యోగస్తులను, నాయకులను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పల్లె క్రాంతి పథకంలో ఎస్టిలకు 100% సబ్సిడీతో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నందున, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.. తొలుత భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారు, గిరిజన పెద్దల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు..అనంతరం గిరిజన సంక్షేమ పాఠశాలల్లోని 10వ తరగతిలో ప్రథమ స్థానాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు కలెక్టర్, పత్తికొండ శాసనసభ్యులు పురస్కారాలు అందజేశారు. అదే విధంగా జిల్లాలో గిరిజన అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న గిరిజన సంఘాల నాయకులకు కలెక్టర్, పత్తికొండ శాసనసభ్యులు శాలువతో సన్మానించారు.అంతకు ముందు లంబాడాహక్కుల పోరాట సమితి కైలాస నాయక్, ఎరుకల పోరాట సమితి స్టూడెంట్స్ అధ్యక్షుడు చంద్రప్ప, నాయకులు యోగేష్ నాయక్, రామచంద్రనాయక్, ట్రైబల్ వెల్ఫేర్ ఫెడరేషన్ నాయకుడు సూర్య, డివిఎంసి మెంబర్ మాలతి లు ప్రసంగించి, వారి సమస్యలను కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి కొండయ్య, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, జిల్లా స్థాయి అధికారులు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు,గిరిజన సంఘాల నేతలు, ప్రజా సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు..

# రోడ్డు ప్రమాదాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పోలీసులు






**నంద్యాల క్రైం, ఆగస్టు 9, (రిపబ్లిక్ న్యూస్):** "రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం" నిర్వహించబడుతుంది.ఈ సందర్భంలో డీఎస్పీ ఆళ్లగడ్డ కే.ప్రమోద్ పర్యవేక్షణలో శనివారం ఆళ్లగడ్డ సబ్‌డివిజన్ పరిధిలో రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో రేవనూరు, చాగలమర్రి, రుద్రవరం, ఉయ్యాలవాడ, కొలిమిగుండ్ల, కొవెలకుంట్ల మొదలగు పోలీస్ స్టేషన్ ల పరిధిలోని ఆయా పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పించడం జరిగింది. ఆటో డ్రైవర్లకు పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులను రవాణా చేయరాదు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ వాహనాలకి సంబంధించిన సరైన ధ్రువపత్రాలు తమ వద్ద ఉంచుకోవాలి. డ్రైవర్ సీట్ కు ఇరుపక్కల ప్రయాణికులను కూర్చోబెట్టుకోరాదు. ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో మర్యాదగాపూర్వకంగా మెలగాలని, మహిళలు చిన్నపిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని పోలీసు అధికారులు అవగాహన కల్పించడం జరిగింది.

# అన్నాచెల్లెళ్ల మధ్య అనుబంధానికి ప్రతీక రాఖీ

### ప్రేమ,ఆప్యాయత, అనురాగం, రక్షణ కలగలిపినదే రాఖీ












**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్) ఆగస్టు 09**

సోదర,సోదరీమణుల మధ్య అనుబంధాన్ని ఈ పండుగ గుర్తు చేస్తుంది. రాఖీ అంటే రక్షణ అని అర్థం.సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఎల్లవేళలా అండగా,రక్షణగా ఉండాలని ఆకాంక్షిస్తారు.సోదరభావం, ఆప్యాయత,ఆనందం అన్ని నిలిచే రాఖీ పండుగను రామసముద్రం గ్రామంలో అన్నచెల్లెళ్లు ఈసారి మరింత ప్రత్యేకంగా జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచే గ్రామం అంతా పండుగ వాతావరణం అలముకుంది.ఇళ్ల ముందు రంగుళ్లు,మామిడాతోరణాలు,పూల సువాసనలు గ్రామాన్ని అలరించాయి.ఈ పండుగ కోసం దూర ప్రాంతాల నుంచి కూడా అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లు రామసముద్రానికి వచ్చారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సోదరీమణులు రాఖీ కట్టి, సోదరులు వారికి బహుమతులు అందజేసి సంతోషం పంచుకున్నారు. "ఇది కేవలం పండుగ కాదు, మన బంధాలను మరింత బలపరిచే రోజు" అని పలువురు గ్రామస్థులు అన్నారు.పండుగ సందర్భంగా గ్రామంలోని పెద్దలు,యువత, చిన్నపిల్లలు అందరూ కలిసికట్టుగా సాంప్రదాయ దుస్తుల్లో అలరించారు. మధురమైన ప్రత్యేక వంటకాల పండుగ రుచిని మరింత పెంచాయి.ఈ సందర్భంగా గ్రామమంతా నవ్వులు,ఆనందాలు,ఆప్యాయతలతో నిండిపోయింది. పసిపిల్లల కిలకిలారావాలు,పెద్దల ఆశీస్సులు,సోదరాభిమానాల కౌగిలింతలు పండుగను మరింత ప్రత్యేకం చేశాయి. ఈ రాఖీ వేడుక గ్రామంలోని ప్రతి ఒక్కరి హృదయంలో చిరస్థాయిగా నిలిచిపోతుందని,ప్రతి ఏడాది ఇలాగే ఉత్సాహంగా జరుపుకోవాలని అందరూ సంకల్పం వ్యక్తం చేశారు.

# ఆగస్టు 9న నుండి తిరుపతిలో యధావిధిగా రాజ్యాంగ పరిరక్షణ ప్రారంభ యాత్ర




**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 9** తిరుపతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఈరోజు జరిగినటువంటి ప్రత్యేక సమావేశంలో, ఆగస్టు 9 నుండి ప్రారంభం అయ్యేటటువంటి రాజ్యాంగ పరిరక్షణ యాత్రని జయప్రదం చేయాలని రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం , రాజ్యాంగం అనువాదుకులు దాసరి చెన్నకేశవులు గారు మాల జేఏసీ రాష్ట్ర నాయకులు రాష్ట్ర ఉద్యోగ మాల సంఘం తులి బిల్లిఅశోక్ బాబుపిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తులిబిల్లి అశోక్ బాబు మాట్లాడుతూ ఈ యొక్క రాష్ట్రంలోని ప్రజలందరకు రాజ్యాంగం పై అవగాహన కల్పిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఇచ్చినటువంటి రిజర్వేషన్ సక్రమంగా అమలు చేయాలని, రిజర్వేషన్ వర్గీకరణ క్రిమిలేయర్ విధానాన్ని వ్యతిరేకిస్తూ, ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ శాతం అమలు చేయాలని, ఎస్సీలకు రిజర్వేషన్ శాతం పెరిగిన జనాభాకు 20% శాతం పెంచాలని ,దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలని, దళితుల మీద జరుగుతున్నటువంటి దాడులను వ్యతిరేకించాలని, యావత్ ఆంధ్ర రాష్ట్ర మొత్తాన్ని చైతన్యం చేయడానికి ఈ యొక్క రాజ్యాంగ పరిరక్షణ యాత్ర తిరుపతిలో ప్రారంభిస్తున్నామని ,ఈ యొక్క యాత్ర కి యావత్ రాష్ట్రంలోని ముఖ్య నాయకులందరూ కూడా పాల్గొనాలని, అదేవిధంగా ఈ యొక్క యాత్రలో అన్ని జిల్లాల్లోని ప్రజలందరూ కూడా జయప్రదం చేయాలని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో భారత రాజ్యాంగాన్ని తెలుగులోకి అనువదించినటువంటి డాక్టర్ చెన్నకేశవులు గారు, రాజ్యాంగం యొక్క హక్కులు విధులు రాజ్యం యొక్క విశిష్టతను యావద రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తారని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో తిరుపతి నియోజకవర్గం స్థానిక మాల నాయకులుఎత్తున దళితుల పాల్గొని రాజ్యాంగ పరిరక్షణ యాత్రని జయప్రదం తెలియజేయాలని పిలుపునిచ్చారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com